జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్తు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 134 విశాఖపట్నం | గురువారం 28 జనవరి 2021 | 8 పేజీలు | వెల : 5.00



# 90 రోజుల్లో పట్టా అందించాలి

## ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి

- వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ఇంటర్నెట్
- డంపింగ్ యార్డుల్లో బయో మైనింగ్



**అమరావతి, జనవరి 27 (ప్రజా పాలన) :** ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసిన వ్యక్తి అర్హుడని తేలితే 90 రోజుల్లోగా ఇంటి స్థలం పట్టా అందించాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అన్నారు. ఇంటి పట్టా కోసం దరఖాస్తు అందుకున్న తొలి 12 రోజుల్లో వలంటీర్, గ్రామ సచివాలయ సిబ్బంది భౌతికంగా వెరిఫికేషన్ పూర్తి చేయాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 30,06,673 ఇళ్లపట్టాలకు గానూ 26,21,049 పట్టల పంపిణీ జరిగిందని, మిగిలిన వాటిని కూడా రెండు మూడు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. మొత్తంగా 87.17 శాతం పట్టాల పంపిణీ జరగ్గా, కాలనీల్లో 90.28 శాతం పంపిణీ పూర్తైందన్నారు. 'నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు'పై క్యాంప్ కార్యాలయంలో సీఎం వైఎస్ జగన్ బుధవారం సమీక్ష నిర్వహించారు. ఇళ్ల స్థలాల పట్టాల కేటాయింపు, పంపిణీ అన్నది నిరంతర కార్యక్రమమని, దాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. సోషల్ ఆడిట్ ద్వారా లబ్ధిదారులను గుర్తించాలన్నారు. నిర్మాణాల్లో ఏకరూపత, నాణ్యత కోసం చర్యలు తీసుకోవాలన్నారు. ఒక కాలనీలో కల్పిస్తున్న సదుపాయాలు, వాటి నిర్మాణ రీతులు తదితర అంశాలపై పూర్తి వివరాలు నివేదించాలన్నారు. వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ఇంటర్నెట్ సదుపాయం కూడా కల్పించాలి. ఇందుకోసం తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. డంపింగ్ యార్డుల్లో బయో మైనింగ్ చేయాలి. వీలైనంత త్వరగా ఈ ప్రక్రియ మొదలుపెట్టాలి.

**పనుల పురోగతి:**

వైయస్సార్ జగనన్న కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనకు తీసుకుంటున్న చర్యలను సీఎం జగన్‌కు అధికారులు వివరించారు. మార్చి 31 నాటికి వాటికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. వివిధ ప్రభుత్వ శాఖలు అందులో భాగస్వాములవుతాయని అధికారులు తెలిపారు. ఇక సీఎం ఆదేశాల ప్రకారం వైఎస్సార్ జగనన్న కాలనీల్లో జనాభాను అనుసరించి మిగతా 2లో..

# మాక్ అసెంబ్లీపై సమీక్షా సమావేశం

- మెజారిటీ ప్రజలు ఈ దేశాన్ని పాలించడమే ప్రజాస్వామ్య స్ఫూర్తి
- బహుజనుల అంతిమలక్ష్యం రాజ్యాధికారమే:గూడూరి సీతామహాలక్ష్మీ

విజయవాడ (ప్రజాపాలన) : బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా అంబేద్కర్ రాజనీతి మూమెంట్, పూలే, అంబేద్కర్ రాజ్యాధికార సమితి, మాస్టర్ కీ స్నేహ సంస్థలు సంయుక్తంగా రూపొందించిన మాక్ అసెంబ్లీని విజయవంతం చేసిన బహుజనులందరికీ గూడూరి సీతామహాలక్ష్మీ ధన్యవాదాలు తెలిపారు. మాక్ అసెంబ్లీ పై సమీక్షా సమావేశం జరిపిన తదనంతరం పత్రికా విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల నుండి 400 కు పైగా బహుజన నాయకులు ఈ మాక్ అసెంబ్లీలో ఎం ఎల్ ఏ లుగా, ఎం ఎల్ సీలుగా అనేక బహుజన కులాల నుండి నాయకులు పాల్గొనడం జరిగింది అన్నారు. మాక్ అసెంబ్లీలో బీసీ కులానికి చెందిన తాను ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వర్తించడం ఆనందదాయకం అన్నారు. చట్ట సభలలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు ఉండాలని పోరాడుతున్న తన తోటి బహుజన మహిళలందరూ మంత్రులుగా, ఎం ఎల్ ఏ లుగా ఈ కార్యక్రమంలో పాలుపంచుకోవడం సంతోషం గా ఉందన్నారు.

మిగతా 2లో..


# నా ఓటు కోసం అవసరమైతే కోర్టుకు వెళ్తా

## ఎస్ఈసీ నిమ్మగడ్డ



**అమరావతి, జనవరి 27 (ప్రజాపాలన) :** హైదరాబాద్‌లో ఓటు హక్కు రద్దు చేసుకున్నానని, తన సొంత ఊరు గుంటూరు జిల్లా దుగ్గిరాలలో ఓటు నమోదు చేయమని అడిగానని ఎస్ఈసీ నిమ్మగడ్డ రమేష్‌కుమార్ తెలిపారు. అయితే స్థానికంగా లేనని ఓటు ఇవ్వలేదని, విచక్షణాధికారాన్ని గౌరవిస్తానని చెప్పారు. ఓటు హక్కు నమోదుపై అప్పీల్‌కు వెళ్తానని, కాదంటే కోర్టుకు వెళ్తామని ఎస్ఈసీ ప్రకటించారు. ఉద్యోగ సంఘాలతో సాన్నిహిత్యం ఉందని, ఇప్పటి వాళ్లకి తెలియదన్నారు. ఉద్యోగుల నుంచి పూర్తి సహకారం వస్తోందని పేర్కొన్నారు. సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలకు ప్రతి ఒక్కరు స్ఫూర్తితో కట్టుబడి ఉండాలని, ధిక్కరిస్తే ఎస్ఈసీ చర్యలు తీసుకుంటుందని నిమ్మగడ్డ రమేష్‌కుమార్ హెచ్చరించారు. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల సన్నాహకం నేపథ్యంలో ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమానికి డీజీపీ గౌతమ్ సవాంగ్‌తో సహా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులు హాజరయ్యారు. గవర్నర్‌తో భేటీ ముగించుకున్న నిమ్మగడ్డ.. వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. పంచాయతీలకు సంబంధించి బుధవారం తొలిదశ నోటిఫికేషన్ విడుదలకానుంది. 29వ తేదీ నుంచి జిల్లాల్లో కలెక్టర్లు, రిటర్నింగ్ అధికారులు నోటీసులు జారీ చేయన్నారు. అదే రోజు నుంచి నామినేషన్లు ప్రారంభం కానున్నాయి.

# జనసేనకు అండగా మెగాస్టార్ చిరంజీవి!



**అమరావతి, జనవరి 27 (ప్రజా పాలన) :** వెండితెరపై చెరగని ముద్ర వేసిన మెగాస్టార్ చిరంజీవి.. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో రాజకీయ రంగ ప్రవేశం చేసి.. ప్రజా రాజ్యం పార్టీని స్థాపించారు. అయితే, ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో ఫలితాలు రాకపోవడంతో ఆ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేసి.. నెమ్మది నెమ్మదిగా మళ్లీ తనకిష్టమైన సినీ రంగంలోనే బిజీ అయ్యారు చిరు. అయితే, ప్రస్తుతం ఆయన మళ్లీ రాజకీయాల్లోనూ క్రియాశీలకంగా మారబోతున్నారని గత కొంత కాలంగా టాక్ వినిపిస్తోంది. మరీ ముఖ్యంగా తమ్ముడు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్.. జనసేనకు అండగా చిరు నిలవబోతున్నారని ఊహాగానాలు వస్తున్నాయి. దీనికి బలం చేకూర్చేలా జనసేన నేత నాదేండ్ల మనోహర్ తాజాగా కీలక వ్యాఖ్యలు చేశారు. త్వరలోనే జనసేన పార్టీలోకి మెగాస్టార్ చిరంజీవి అడుగుపెట్టబోతున్నారనే అభిప్రాయాన్ని ఆయన వెలిబుచ్చారు. పవన్ కళ్యాణ్ వెంట త్వరలోనే చిరంజీవి నడవబోతున్నారనీ, ఈ విషయమై ఇప్పటి జనసేనకు అండగా ఉంటానని చిరు స్పష్టమైన హామీ ఇచ్చారని ఆయన వెల్లడించారు. ఈ విషయం పట్ల జనసేన శ్రేణులతో పాటు మిగతా 2లో..

# మహిళలు స్వతంత్రంగా ఎదగాలి : రాహుల్ గాంధీ



**మళప్పురం, జనవరి 27 (ప్రజాపాలన) :** మహిళలు స్వతం త్రంగా వ్యవహరించాలని, ఆర్థికంగా, మానసికంగా స్వావలంబన సాధించాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చెప్పారు. బుధవారం ఆయన విద్యార్థినులతో మాట్లాడుతూ, మహిళలు, బాలికలు సొంతంగా అభివృద్ధి చెందేందుకు ప్రయత్నించా లన్నారు. స్వతంత్రంగా వ్యవహరించడం చాలా ముఖ్యమని చెప్పారు. బాలికలు, మహిళలు స్వతంత్రులుగా ఉండటాన్ని సమాజం ఇష్ట పడదన్నారు. మరికొద్ది నెలల్లో శాసన సభ ఎన్నికలు జరగబోతున్న కేరళలో రెండు రోజులపాటు పర్యటించేందుకు రాహుల్ గాంధీ వచ్చారు. ఆయన బుధవారం వందూర్‌లో ప్రభుత్వ హయ్యర్ సెకండరీ వొకేషనల్ స్కూల్ విద్యార్థినులతో మాట్లాడారు. బాలికలు, మహిళలు స్వతంత్రులుగా ఉండటాన్ని సమాజం ఇష్టపడదని, అందువల్ల బాలికలపై మరింత ఎక్కువ బాధ్యత ఉందని చెప్పారు. బాలికలు స్వతంత్రులై, ఇతర బాలికలకు సహాయపడాలని అన్నారు. అణకువ, ఇతరులపట్ల గౌరవ భావం ఎదుగుదలకు దోహదపడతాయని చెప్పారు.

# ఉద్యమం నుండి వైదొలిగిన రెండు రైతు సంఘాలు



**న్యూఢిల్లీ, జనవరి 27 (ప్రజాపాలన) :** మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశ రాజధానిలో అన్నదాతలు చేపట్టిన ట్రాక్టర్ ర్యాలీ ఉద్రిక్తతలు దారి తీయడంతో.. ఈ ఉద్యమం నుండి రెండు రైతు సంఘాలు తప్పు కున్నాయి. వేరొకరి మార్గదర్శకాలతో ఈ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లలేమంటూ...అందుకే ఆందోళనల నుండి తప్పుకుంటున్న ట్లు రాష్ట్రీయ కిసాన్ మజ్దూర్ సంఘ టన్ నేత విఎం సింగ్ పేర్కొన్నారు. భారతీయ కిసాన్ యూనియన్ (బికెయు) భాను కూడా అదే దారిలో నడిచింది. మంగళవారం నాటి ఘటనలు తమను తీవ్రంగా బాధించాయని బికెయు భాను ప్రెసిడెంట్ ఠాకూర్ భాను ప్రతాప్ సింగ్ అన్నారు. కాగా, సంయుక్త కిసాన్ మోర్చా సింఘు సరిహద్దు వద్ద బుధవారం సమావేశం నిర్వ హించింది. ఈ ఆందోళనల్లో అసాం ఘిక శక్తులు పాల్గని...అల్లర్లను ప్రేరేపించాయని పునరుద్ఘాటించింది. ఎర్రకోటలో ఉద్రిక్త ఘటనలకు పాల్పడిన వారు సర్దార్లు కాదని..వారు గద్దర్లు (దేశ ద్రోహు లని) అని ఓరైతు విమర్శించారు. కాగా, హింసాత్మక ఘటనల వెనుక పంజాబ్ నటుడు, గాయకుడు దీప్ సిద్ధు ఉన్నాడని పలు రైతు సంఘాలు ఆరోపిస్తున్నాయి.

# ఈసీ సెన్సూర్ ఆర్డర్‌ని తిప్పి పంపిన ప్రభుత్వం

**విజయవాడ, జనవరి 27 (ప్రజా పాలన) :** ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేశ్ కుమార్ సెన్సూర్ ఆర్డర్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తిప్పి పంపింది. పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, కమిషనర్ గిరిజా శంకర్‌లపై ఎన్నికల కమిషనర్ సెన్సూర్ ఆర్డర్‌కు బుధవారం ఆదేశాలు జారీ చేయగా ఎస్ఈసీకి ఆ అధికారం లేదని ప్రభుత్వం తిప్పి పంపింది. అధికారుల వివరణ లేకుండా ప్రొసీడింగ్స్‌ను జారీ చేయలేరన్న ప్రభుత్వం ఐఏఎస్ అధికారుల సర్వీస్ నిబంధనలకు విరుద్ధంగా చర్యలు తీసుకునే అధికారం లేదని తెలిపింది. అసలు అధికారుల వివరణ కూడా మిగతా 2లో..




# 90 రోజుల్లో పట్టా అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

అంగన్‌వాడీ కేంద్రాలు, వైఎస్సార్ క్లినిక్కులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, స్కూళ్లు, బస్టా పులు తదితర నిర్మాణాలపై అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు. ఈ సమీక్షలో గృహ నిర్మాణ శాఖ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథ రాజు, ల్యాండ్ అడ్మిని స్ట్రేషన్ చీఫ్ కమిషనర్ నీరబ్‌కు మార్ ప్రసాద్, పురపాలక, పట్టణా భివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి వై. శ్రీలక్ష్మి, గృహనిర్మాణశాఖ ముఖ్య కార్యదర్శి అజయ్ జైన్, రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి ఉషారాణి, ముఖ్యమంత్రి ప్రధాన సలహాదారు నీలం సాహ్ని, ఇతర ఉన్నతాధి కారులు పాల్గొన్నారు.

## జనసేనకు అండగా మెగాస్టార్ చిరంజీవి!

(మొదటి పేజీ తరువాయి)

మెగా అభిమా నులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఏపీలో జరగబోయే స్థానిక ఎన్నికల అన్ని స్థానాల్లోనూ జనసేన పోటీ చేస్తుందని నాదేండ్ల మనోహర్ స్పష్టం చేశారు. ఎన్నికల విషయమై ఇప్పటికే బీజేపీ, జనసేనలు సమావేశమై చర్చించాయని తెలిపారు. ఇక రాష్ట్ర ప్రభుత్వంపై ఆయన పలు విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో నియంత పాలన కొనసాగుతోందని ఆరో పించారు. జగన్ సర్కారుకు రోజులు దగ్గరపడ్డాయంటూ విమర్శించారు. ఇక ఎన్నికలు రాష్ట్రంలో ప్రశాంత వాతావరణంలో జరగాలనీ, దీనికి అనుగు ణంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్ని కలు జరగాలనీ, ఏకగ్రీవాలకు జనసేన వ్యతిరేకమని నాదేండ్ల ప్రకటించారు.

# ఈసీ సెన్సూర్ ఆర్డర్‌ని తిప్పి పంపిన ప్రభుత్వం

(మొదటి పేజీ తరువాయి)

పెనాల్టీ ఎలా సిఫార్సు చేస్తారని ప్రశ్నించింది. ఇద్దరు సీనియర్ అధికారులపై చర్యలు తీసుకోవడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. కాగా పంచాయతీరాజ్ శాఖ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది, కమిషనర్ గిరిజా శంకర్‌లను బదిలీ చేయాలన్న ప్రభుత్వ ప్రతిపాదనకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) నిమ్మగడ్డ రమేశ్ కుమార్ అడ్డు చెప్పిన విషయం తెలి సిందే. కీలకంగా వ్యవహరించాల్సిన ఈ ఇద్దరినీ ఎన్నికల ప్రక్రియ మధ్యలో బదిలీ చేయడంవల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని ఆయన మంగళవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్‌కు లేఖ రాశారు. వారి బదిలీ ప్రతిపాదనను తిరస్కరించిన నిమ్మగడ్డ.. ఆ ఇద్దరిపై 'సెన్సూర్' పేరిట క్రమశిక్షణ చర్యలు తీసుకుంటూ మంగళవారం వేరుగా ఆదేశాలు జారీచేశారు. గ్రామ పంచాయతీల వారీగా ఓటర్ల జాబితా తయారీలో వారు నిర్లక్ష్యంగా వ్యవహరించారని, విధి నిర్వహణలో వారు విఫలమైనట్లుగా వారి సర్వీసు రికార్డులో నమోదు చేయాలన్నారు. సెన్సూర్ కింద క్రమశిక్షణ చర్యలంటే ఒక ఏడాదిపాటు పదోన్నతులకు అవకాశం ఉండదని అర్థం చేసుకోవాలని అధికార వర్గాలు చెప్పాయి.

## ఆధార్ ఇవ్వొద్దు

**న్యూఢిల్లీ, జనవరి 27, (ప్రజాపాలన) :** కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అలర్ట్ చేస్తోంది. మోసపోవద్దంటూ హెచ్చరిస్తోంది. మోసగాళ్లు ఇప్పుడు కొత్త మార్గం లో ప్రజలకు మోసం చేస్తున్నారు. అందుకే మోదీ సర్కార్ కూడా ప్రజలను హెచ్చరిస్తోంది. మోసగాళ్ల ఉచ్చులో పడొద్దని సూచిస్తోంది. లేదంటే ఇబ్బంది పడాల్సి రావొచ్చు. మోసగాళ్లు కొంత మంది కరోనా వ్యాక్సిన్ కోసం అంటూ ప్రజలకు మోసపూరిత కాల్స్ చేస్తున్నారని తెలుస్తోంది. మీకు కరోనా వ్యాక్సిన్ వచ్చిందని, దీని కోసం మీ ఆధార్ నెంబర్, ఓటీపీ చెప్పాలని కోరతారు. డ్రగ్ అథారిటీ ఆఫ్ ఇండియా నుంచి కాల్ చేస్తున్నట్లు మోసగాళ్లు చెబుతారు. కోవిడ్ 19 వ్యాక్సిన్ పొందాలని భావిస్తే ఆధార్ నెంబర్, ఓటీపీ చెప్పాలని మోసగాళ్లు కోరతారని, వీరి ఉచ్చులో పడొచ్చని కేంద్రం తెలిపింది. మరీము ఖ్యంగా సీనియర్ సిటిజన్స్‌ను అలర్ట్ చేసింది. ఎట్టిపరిస్థితుల్లోనూ ఓటీపీ, వ్యక్తిగత వివరాలు చెప్పొద్దని పీఐబీ ఫ్యాక్ట్ చెక్ ట్విట్టర్ వేదికగా తెలియజేసింది.

# మాక్ అసెంబ్లీపై సమీక్షా సమావేశం

(మొదటి పేజీ తరువాయి)

దేశాన్ని పరిపాలించే సమర్థత,నైపుణ్యం అన్ని మన బహుజనులలకు ఉ న్నాయి అని తెలపడానికే ఈ మాక్ అసెంబ్లీ కార్యక్రమం నిర్వహించడానికి ముఖ్య ఉద్దేశ్యంఅన్నారు.ఇంతకాలం మీరు ఇచ్చే వాళ్లుగా మేము(బహుజనులు) పుచ్చుకునే వాళ్లుగా ఉన్నామని మమ్మల్ని ఓటేసే యంత్రాలుగా మాత్రమే పరిగణించిన వాళ్లకు ఈ మాక్ అసెంబ్లీ కనువిప్పు కలిగించేదిగా ఉందన్నారు.ఇంత కాలం పాలించిన వారు 80 శాతం ఉ న్న బహుజనుల సమస్యలు పరిష్కరించడంలో వైఫల్యం చెందడం మూలంగానే పరిపాలన ఎలా చేయాలో ఆచరణాత్మకంగా చూపించడానికే మోడల్ అసెంబ్లీ ని రూపొంచామన్నారు. రిజర్వేషన్ వల్ల మా ప్రతిభ తగలబడి పోతుంది అని గగ్గోలు పెడుతున్న ఈ అల్ప సంఖ్యాక వర్గాలకు తమ సమాధానం ఒక్కటే నని మాకు కావలసింది రిజర్వేషన్లు మాత్రమే కాదు చట్ట సభలన్నింట్లో ప్రాతినిధ్యం కావాలన్నదే తమ ధ్యేయం అన్నారు.జనాభా దామాషా ప్రకారము న్యాయం జరగాలంటే మొదట కులాల జననగణన జరగాలన్నారు.40 లక్షల జనాభా ఉండి కూడాతమ ప్రాతినిధ్యం అసెంబ్లీలో కాలు పెట్టని కులాలు ఎన్నో ఉన్నాయన్నారు.మాక్ అసెంబ్లీ చెప్పదల్చుకున్న ది ఇదే అన్నారు.అల్ప సంఖ్యాక వర్గాల ఆధిపత్యం లో తమ సమస్యలను వినిపించుకోలేని బహుజన కులాలకు గొంతుక గా ఈ మాక్ అసెంబ్లీ నిలిచిందన్నారు.మెజారిటీ ప్రజలు ఈ దేశాన్ని పాలించడమే ప్రజాస్వామ్య స్ఫూర్తి అన్నారు. బహుజనుల రాజ్యాధికారం తమ అంతిమ లక్ష్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాక్ అసెంబ్లీలో మంత్రులు గా పాల్గొన్న బహుజన మహిళా ప్రతినిధులు,బహుజన నాయకులు పాల్గొన్నారు.

## దోపిడి దొంగల బీభత్సం.. తల్లీకుమారుడు హతం

**చెన్నై జనవరి 27 (ప్రజాపాలన) :** తమిళనాడు జిల్లాలోని కడలూరు శిక్కాజీలో దోపిడి దొంగలు బీభత్సం సృష్టించారు. తల్లికొడుకును హత్యచేసి ఓ ఇంట్లో 16 కిలోల బంగారాన్ని దోచుకున్నారు. హంతకుల్లో ఇద్దరిని గంటల వ్యవధిలో హంతకులను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా పోలీసులు నిందితుల మధ్య కాల్పులు జరిగాయి. నిందితుల్లో ఒకరు చనిపోయారు. శిర్గాళీ లో ఉదయం 6 గంటల సమయంలో రాజస్థాన్ కు చెందిన దొంగల ముఠా ధనరాజ్ ఇంటిపై దాడి చేసింది. అతని భార్య కుమారున్ని హత్య చేసి 16 కిలోల బంగారం, కారును తీసుకుని పోయారు. దొంగల దాడిలో కుమారుడు అఖిల్, భార్య ఆశ అక్కడికక్కడే మరణించారు.

# రాజకీయ లబ్ధికై క్రైస్తవులపై ఆరోపణలు మానుకోవాలి

### యలమంచిలి ప్రవీణ్ కుమార్

**విజయవాడ, జనవరి 27, (ప్రజా పాలన) :** రాజకీయ లబ్ధికై క్రైస్తవులపై నిందలు వేయడం రాజకీయ నాయకులు మానకోవాలని క్రీస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు యలమంచిలి ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం గాంధీ నగరంలోని ఓహోటల్‌లో క్రీస్టి యన్ జాయింట్ కమిటీ ఆధ్వర్యం లో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యలమంచిలి ప్రవీణ్ కుమార్ అధ్యక్షత వహిం చారు. ఆంధ్ర రాష్ట్రంలో క్రైస్తవత్వం మీద జరుగుతున్న దాడులు క్రైస్తవులపై పలువు తమ రాజకీయ లబ్ధికై అనేక ఆరోపణలు చేస్తు విమర్శలు చేస్తున్నారని ప్రవీణ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ తీవ్ర ఆరోపణలు ఖండిస్తూ పలు తీర్మానం చేయడం జరిగింది. క్రైస్తవుల్ని కించపరుస్తూ క్రైస్తవుల మనోభావాల్ని దెబ్బతీస్తూ చేసే ఆరోపణల పై స్పందించాలని ఆంధ్రప్రదేశ్ క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ సూచించింది.ప్రతి జిల్లాలో సమావేశమై క్రైస్తవుల్ని అప్రమత్తం చేయడంతో పాటు రాష్ట్రంలో అన్ని జిల్లాల మండలాల్లో ముఖ్య కేంద్రల్లో సమావేశములు నిర్వహించి సలహలు సూచనలు తీసికోని కార్యాచరణ రుపొందించు కోవాలని ఈ కమిటీ తీర్మానించింది.

క్రైస్తవుల ఐక్యతను చాటి చెప్పటాన్ని కులాలకు తావులేకుండా అందరు ఐక్యతతో ఉండాలని కమిటీ సూచించింది. క్రైస్తవులు ఏ మతాన్ని కించపరచటం మా అభిమతం కాదు కేవలం క్రీస్తు ప్రేమను చాటటం తప్ప ఏ పార్టీకి,వర్గానికి వ్యతిరేకం కాదని ఆంధ్రప్రదేశ్ జాయింట్ యాక్షన్ కమిటీ ద్వారా చాటి చెప్పాలని ఈ కమిటీ తీర్మానించింది.టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు క్రైస్తవులపై చేసిన తీవ్ర వ్యాఖ్యలు ఖండిస్తున్నా మనిచంద్రబాబు నాయుడు క్రైస్తవులు బలవంత పుమత మార్పిడిలు చేస్తున్నారని వాటిని నిరూపించాలి అని డిమాండ్ చేశారు.చంద్రబాబు మ్యానిఫెస్టోలో పాస్టర్ లకు ఐదు వేలుస్తామని పెట్టలేదా?అని మా మత గురువుల దగ్గర ఆశీర్వచనాలు తీసుకోలేదా న్నారు.చంద్రబాబు క్రైస్తవుల పై చేసిన అనుచిత వ్యాఖ్యలపై బహిరంగ చర్చకు రావాలని డిమాండ్ చేశారు.

చంద్రబాబు నాయుడునోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని 13 జిల్లాలలో పర్యటించి క్రైస్తవులతో చర్చించి చంద్రబాబు వ్యాఖ్యలపై నిరసనలు తెలుపుతామన్నారు. ఈ కార్యక్రమములో రాష్ట్ర క్రైస్తవ నాయకులు డా ॥ బి . దయానందం, రెవరెండ్ విజయరావు , రెవరెండ్ బాలరాజు,వేదర సురేష్ కుమార్,మేజర్ ఎబినేజర్,రెవరండ్ కరణానిధి రెవరండ్ శ్యాముల్ పాల్,బిషప్ జార్జ్ తదితరులు పాల్గొన్నారు.

## అన్ని చోట్లా పోటీ

**విజయవాడ జనవరి 27, (ప్రజాపాలన) :** స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని చోట్లా పోటీ చేయనున్నట్లు జనసేన సీనియర్ నేత నాదెండ్ల మనోహార్ తెలిపారు. ఏకగ్రీవాల విషయంలో గత ఘటనల దృష్ట్యా మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరంఉందన్నారు. జనసేన, భాజపా కలిసి విజయవాడలో నిర్వహించిన ఉమ్మడి సమావేశంలో నాదెండ్ల మాట్లాడుతూ 'ఏకగ్రీవాల విషయంలో అధికార పార్టీ నాయకులు మట్లాడిన మాటలపై జనసేన, భాజపా ఉమ్మడి నేతలు గవర్నర్ను కలుస్తాం. వైకాపా నాయకులు మాటలు ఏకగ్రీవాలను ప్రోత్సహిస్తున్నట్లు ఉంది. కనీవినీ ఎరుగని రీతిలో ఏకగ్రీవాలపై పత్రికల్లో ప్రకటనలు వేయడం ఆశ్చర్యంగా ఉంది. యువతను ప్రోత్సహించేలా కార్యక్రమాలు ఉండాలి. శాంతియుత వాతావరణం లో ఎన్నికలు జరగాలి' అని అన్నారు. ఏపీ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు మాట్లాడుతూ..'గతంలో జరిగిన హింసాత్మక ప్రక్రియను ప్రభుత్వం నిలుపుదల చేయాలి అని అన్నారు.

# కరిష్మాకు గోల్డ్ మెడల్ ప్రదానం చేసిన క్రేసెంట్



**నెల్లూరు జనవరి 27 (ప్రజాపాలన) :** నెల్లూరు జిల్లా , రాపూరు మండల కేంద్రమైన రాపూరు పట్టణం మసీదు వీదికి షేక్ మన్సూరు కరిష్మా ఇంజనీరింగ్ లో గోల్డ్ మెడల్ సాధించారు. తమిళనాడు రాష్ట్రం కాంచీపురం జిల్లా వండలూరు లోని క్రీసెంట్ యూనివర్సిటీ ఈమేరకు యూనివర్సిటీ ఆడిటోరియం లో జరిగిన కాన్వగేషన్ కార్యక్రమములో 2020 విద్యా సంవసరం లో బి.టెక్, ఈ.సి.ఈ. లో గోల్డ్ మెడల్ ప్రకటించి పట్టాను ప్రదానం చేశారు. కరిష్మా పదవ తరగతి వరకు రాపూరు లోని గుడ్ షపర్డ్ ఇంగ్లీష్ మాధ్యమం లో చదివారు. 2014లో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 98శాతం ఉత్తీర్ణత సాధించి డివిజన్ స్థాయిలో మొదటి స్థానం లో నిలిచారు. ఉత్తమ ప్రతిభ కనపరుచినందుకు అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా గోల్డ్ మెడల్ ప్రశంస పత్రం, 20 వేల రూపాయలు ప్రోత్సాహక నగదు బహుమతి తిరుపతి లో ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన సభలో పాల్గొని అందుకున్నారు . ఇంటర్మీడియట్ నెల్లూరు లోని నారాయణ కాలేజ్ లో చదివి ,2016 నాటి ఫలితాల్లో ,98 శాతంతో ఉత్తీర్ణత సాధించారు. తమిళనాడు లోని క్రీసేంట్ యూనివర్సిటీ లో ఇంజనీరింగ్ లో ఈ.సి ఈ .బ్రాంచ్ తీసుకొని 2020 లో ప్రాటించిన ఫలితాల్లో 10 పాయింట్లతో యూనివర్సిటీ టాపర్ గా నిలిచి గోల్డ్ మెడల్ పొందారు. ఫైనల్ ఇయర్ లో వుండగానే క్యాంపస్ సెలెక్షన్ లో ప్రముఖమైన ఐదు కంపెనీలు ఉద్యోగం ఇచ్చేందుకు ఆఫర్ వచ్చింది. భవిష్యత్తులో సివిల్స్ ప్రిపరేషన్ కు ఒత్తుడి లేని ఫోర్డ్ కంపెనీ ఉద్యోగం చేసేందుకు ప్రణాళి చేసుకున్నారు. ప్రస్తుతం కరిష్మా ఇంటివద్దనుంచే ఆన్లైన్ ద్వారా ఉద్యోగం చేస్తున్నారు. తన తల్లిదండ్రుల కోరిక మేరకు ఐ. ఎ.ఎస్ . శిక్షణ న్యూ ఢిల్లీ లో తీసుకునేందకు సిద్ధమవుతున్నానని బుధవారం ఒక ప్రకటనలో కరిష్మా స్పష్టం చేశారు.

# ఇంటింటికి రేషన్ ..వాయిదా

**విజయవాడ, జనవరి 27, (ప్రజాపాలన) :** ఏపీ పంచాయతీ ఎన్నికల ప్రభావం పథకాలపై కనిపిస్తోంది. ఫిబ్రవరి 1 నుంచి ప్రారంభం కావాల్సిన రేషన్ డోర్ డెలివరీ పథకం వాయిదా పడింది. అనంతపురం జిల్లా కదిరిలో సీఎంవైఎస్ జగన్ ఈ పథకాన్ని ప్రారంభించాలని భావించారు. ఈ కార్యక్రమాన్ని కూడా అధికారులు రద్దు చేశారు. ఏడాది కాలంగా ఈ కార్యక్రమం వాయిదా పడుతోంది. బియ్యం కార్డుల మంజూరులో ఆలస్యం, కరోనా లాక్ డౌన్, ఆ తర్వత కొత్త కార్డుల మంజూరు వంటి పనులు ఆలస్యం కావడంతో పథకం ప్రారంభోత్సవం వాయిదా పడుతూ వస్తోంది.రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ డోర్ డెలివరీ కోసం 9,260 వాహనాలు తీసుకున్నారు. ఈ వాహనాలను రూ.539 కోట్ల వ్యయంతో కొనుగోలు చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈడబ్ల్యూఎస్, ఈబీసీ కార్పొరేషన్ల ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు పంపిణీ చేస్తున్నారు. మొబైల్ వాహనం ద్వారా రోజుకు 90 కార్డులకు తగ్గకుండా 18 రోజుల పాటూ కార్డులు ఉన్నవారికి బియ్యం పంపిణీ చేయనున్నారు. ఎలక్ట్రానిక్ తూకం ద్వారా సరుకుల్ని అందిస్తారు. ప్రతి బియ్యం సంచికి యూనిక్ కోడ్ కూడా ఉంటుంది. వాలంటీర్ల ద్వారా కార్డుదారులు బయోమెట్రిక్ పరికరాల్లో ఇళ్ల దగ్గరే వేలి ముద్రలు తీసుకుని నిత్యావసరాలను అందజేస్తారు.ఈ డోర్ డెలివరీ వాహనాల్లో సరుకులు తూకం వేసే కాంటాను అమర్చి.. ఇంటి దగ్గరే లబ్ధిదారులకు రేషన్ అందించనున్నారు. ట్రక్కులో ఒక ఫ్యాన్, ఫైర్ ఎక్సటింగ్విషర్, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ అందుబాటులో ఉంచనున్నారు. రేషన్ ట్రక్కు కాలనీలకు వెళితే.. అక్కడి లబ్ధిదారులకు తెలిసే విధంగా ఎనౌన్సమెంట్ కోసం మైక్ సిస్టమ్‌ను కూడా ఇందులో ఏర్పాటు చేయనున్నారు.

# సుందరకాండ అఖండ పారాయణంతో మార్మోగిన సప్తగిరులు

**తిరుమల, జనవరి 27 (ప్రజాపాలన) :** సృష్టిలోని సకల జీవరాశులు ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీవారిని ప్రార్థిస్తూ తిరుమల నాదనీరాజనం వేదికపై బుధవారం ఉదయం సుందరకాండలోని 36వ సర్గ నుంచి 38వ సర్గ వరకు ఉన్న 188 శ్లోకాలను పారాయణం చేశారు. ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారం ద్వారా భక్తులు తమ ఇళ్ల నుంచే పారాయణంలో పాల్గొన్నారు. ఈ 9వ విడత సుందరకాండ అఖండ పారాయణం ఉదయం 7 నుండి 9 గంటల వరకు జరిగింది. కోవిడ్ – 19 లాక్‌డౌన్‌ను అధిగమించాలని లోక కల్యాణార్థం టిటిడి నిర్వహిస్తున్న పరాయణ యజ్ఞంలో భాగంగా, మంత్ర పరాయణం ప్రారంభించి 293 రోజులు పూర్తి చేయగా, జనవరి 27వ తేదీకి సుందరకాండ పారాయణం 231 రోజులు పూర్తి అయింది. వాల్మీకి మహర్షి రచించిన రామయణంలోని సుందరకాండ పారాయణం వలన బుద్ధి, బలం, దైర్యం, భయం లేక పోవడం, సఖల జీవులు ఆయురారోగ్యాలతో ఉంటాయి.

సుందర కాండలోని 68 సర్గలలోని 2821 శ్లోకాలను మొత్తం 16 పర్యాయలు అఖండ పారాయణం నిర్వహిస్తారు. టిటిడి ఇప్పటివరకు ఎనిమిది పర్యాయలు సుందరకాండ అఖండ పారాయణం పూర్తి చేసింది. తొమ్మిదవ విడత అఖండ పారాయ ణంలోని 188 శ్లోకాలను ధర్మగిరి వేద విజ్ఞాన పీఠం ప్రిన్సిపాల్ కెఎస్ఎస్ అవధాని పర్యవేక్షణలో పవన్‌కుమార్ శర్మ, రామానుజా చార్యులు పారాయణం చేశారు. ఈ పారాయణంలో దాదాపు 200 మంది ధర్మగిరి వేద పాఠశాల, ఎస్వీ వేద విశ్వవిద్యాలయం అధ్యాపకులు, ఎస్వీ ఉన్నత వేద అధ్యాయన సంస్థకు చెందిన వేద పారాయణ దారులు, రాష్ట్రీయ సంస్కృత విశ్వవిద్యాలయంకు చెందిన శాస్త్రీయ పండితులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఈవో ఎ.వి. ధర్మారెడ్డి, జాతీయ సంస్కృత వర్సిటీ ఉప కులపతి మురళీధర శర్మ, అన్నమాచార్య ప్రాజెక్ట్ సంచాలకులు దక్షిణామూర్తి, ఉన్నత వేద అధ్యయన ప్రాజెక్టు ప్రత్యేకాధికారి విభీషణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# స్వేచ్ఛగా, నిర్భయంగా నామినేషన్లు వేయండి

**విజయవాడ జనవరి 27, (ప్రజాపాలన) :** ఆంధ్రప్రదేశ్లో పంచాయతీ ఎన్నికల వేడి రగులుకున్న వేళ టీడీపీ అధినేత చంద్రబాబు పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. పార్టీ ప్రజా ప్రతినిధులు, మండల, గ్రామ కమిటీ సభ్యులతో నిన్న టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వైసీపీ దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కోవాలని, ఎవరూ అధైర్య పడొద్దని సూచించారు. నామినేషన్ల తొలి రోజే వీలైనన్ని ఎక్కువ నామినేషన్లు దాఖలు చేయాలన్నారు. ముఖ్యంగా బలవంతపు ఏకగ్రీవాలను అడ్డుకోవాలని సూచించారు. అభ్యర్థులందరూ అవసరమైన ధ్రువపత్రాలను రెడీ చేసుకోవాలని సూచించారు. సామాజిక మాధ్యమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆన్లైన్లో నో డ్యూస్ సర్టిఫికెట్ పొందేందుకు వీలు కల్పించాలని ఎన్నికల సంఘాన్ని కోరినట్టు చెప్పారు. ఎన్నికల్లో ఎదురయ్యే ఇబ్బందుల సమాచారాన్ని అందించేందుకు 24 గంటలూ పనిచేసేలా మంగళగిరిలోని కేంద్ర కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. జగన్ పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని, గత 20 నెలల్లో గ్రామాల్లో ఒక్క అభివృద్ధి పనిని కూడా చేపట్టలేదని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ కాలంలో పేదలపై ఏకంగా రూ. 70 వేల కోట్ల పన్నులు వేశారని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలపై దౌర్జన్యాలు, ఆలయాలపై దాడులతో వైసీపీ అన్ని వర్గాలకు దూరమైందన్నారు. ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగితే వైసీపీ ఓటమి పాలవుతుందని చంద్రబాబు అన్నారు.

# ఎన్నికలకు వాలంటీర్లు దూరం

**విజయవాడ, జనవరి 27, (ప్రజాపాలన) :** నిర్వహించారు. డీజీపీ గౌతమ్ సవాంగ్‌తో సహా జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, అధికారులు హాజరయ్యారు. ఎన్నికల ఏర్పాట్లు, భద్రతాపరమైన అంశాలపై చర్చించారు. అధికారులకు ఎస్ఈసీ కీలక సూచనలు చేశారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఎన్నికల నిర్వహణపై చర్చించారు. అలాగే కరోనా వ్యాక్సిన్ పంపిణీ అంశంపైనా ప్రస్తావనకు వచ్చింది.వాలంటీర్లను ఎన్నికలకు దూరంగా ఉంచాలని.. వారికి ఎలాంటి విధులు అప్పగించొద్దని నిమ్మగడ్డ సూచించారు. ఏకగ్రీవాలను స్వాగతించాలని.. మొదటి ప్రాధాన్యతగా ఎన్నికలు తీసుకోవాలన్నారు. కలెక్టర్లు కాల్ సెంటర్ల ద్వారా ఫిర్యాదులు తీసుకోవాలన్నారు.. ఎట్టిపరిస్థితుల్లో వ్యాక్సినేషన్ ఆగకూడదు అన్నారు. ఎన్నికల కమిషన్ ఓ ప్రత్యేక యాప్ తీసుకొచ్చిందని.. గొడవలు, అసాంఘిక చర్యల సమాచారాన్ని పౌరులు ఈ యాప్ ద్వారా పంపొచ్చన్నారు.

## దివ్యంగులు కూడా రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

– రోడ్ సేఫ్టీ ఎన్జీవో




**నరసరావుపేట, ప్రజాపాలన :** 32వ జాతీయ రహదారి భద్రతా కార్యక్రమంలో భాగంగా పదవరోజు నరసరావుపేట పార్లమెంటు కేంద్రంలో దివ్యంగులు ద్విచక్ర వాహనాల పై రోడ్డు పై ప్రయాణిస్తున్న సమయంలో వారికి రహదారి భద్రత పై తమ సంస్థ సభ్యుల ద్వారా రోడ్డు భద్రతా అవగాహన కలిపించటం జరిగింది అని రోడ్డు సేఫ్టీ యన్. జి. ఓ ప్రెసిడెంట్ ఆర్. కె. దుర్గ పద్మజ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఈ రోజుల్లో దివ్యంగులు కూడా మోటారు వాహనాల పై ప్రయాణం చేస్తుంటారు అని భావించి వారికి సంబంధించిన ముక్యంగా అతివేగంగా వాహనాన్ని నడపవద్దు అని, రోడ్డు మధ్యలో కాకుండా ఒకవైపు మాత్రమే వచ్చే పోయే వాహనాలు గమనించి వాహనాలు నడపాలి అని తొందరపాటుతో వాహనాలు నడపవద్దు అని వారికి రహదారి భద్రతా నినాదం సడక్ సురక్షా జీవన్ రక్షా నినాదం గురించి తెలిపారు ఈ కార్యక్రమంలో యన్. జి. ఓ సభ్యులు బాషా, కోటేశ్వరరావు, సాంబశివరావు లు పాల్గొన్నారు.

# మేజర్ పంచాయతీ కారంపూడి ఎస్టీ మహిళకు రిజర్వు




- సర్పంచ్ పీఠం కోసం ఆశావహుల పోటాపోటీ
- ఇప్పటికే ద్వితీయస్థాయి నేతల చుట్టూ ప్రదర్శనలు చేస్తున్న ఆశవహులు

**గుంటూరు బ్యూరో, ప్రజాపాలన** :మేజర్ పంచాయతీ కారంపూడి గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రభుత్వం ఎస్టీ మహిళకు రిజర్వు చేసింది ఆదాయం కలిగిన పంచాయతీ కావటంతో ఆశావహుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది. సర్పంచ్ పీఠాన్ని దక్కించుకునేందుకు ఇప్పటికే కొందరు ఆశావహులు వివిధ పార్టీల ద్వితీయ శ్రేణి నాయకుల చుట్టూ ప్రదర్శనలు చేస్తూ తమకే మద్దతూ ఇవ్వాలని ఎవరికీ వారు కోరుతున్నట్లు సమాచారం అధికార పార్టీ వైసీపీ లో ఇప్పటికే రెండు పేర్లు ప్రచారంలోకి వచ్చాయి వైసీపీ తరపున పోటీ చేసేందుకు తేజావత్.తేజానాయక్ తన సతీమణిని సర్పంచ్ బరిలో దింపేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం మరోపక్క అదే పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ కంప. నాగరాజు తన సతీమణిని రంగంలో దింపేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు. ఇద్దరు గిరిజన నాయకులు ఎమ్మెల్యే ఆశీస్సుల కోసం బాలప్రదర్శనకు సిద్ధం అవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం వీరిద్దరిలో ఎమ్మెల్యే ఆశీస్సులు ఎవరికీ దక్కుతాయా అనేది వేచి చూద్దాం. తేజనాయక్ కారంపూడిలో రైతు నాయకుడిగా అన్నివర్గాలకు సుపరిచితుడు అన్ని వర్గాల ప్రజలతో మంచి సత్సంబంధాలు కలిగి ఉన్నాయి వైసీపీ ముఖ్యనేతలతో కూడా మంచి సంబంధాలు ఉన్నట్లు తెలుస్తుంది మరో పక్క కంప.నాగరాజు మాజీ సర్పంచ్‌గా గ్రామంలో అందరికి సుపరిచితుడే వీరిలో ఎమ్మెల్యే ఆశీస్సులు ఎవరికీ దక్కుతాయా అనేది వేచి చూడాల్సి ఉంది. మరోపక్క తెలుగుదేశం పార్టీ తరపున మాజీ ఎంపిపి రామావత్. నాగుల్ నాయక్ తన సతీమణిని బరిలో దింపేందుకు వ్యూహరచన చేస్తున్నట్లు సమాచారం ఈ మేరకు తెలుగుదేశం పార్టీ అధిష్టానాన్ని కూడా తను పోటీచేస్తున్న విషయాన్నీ తెలియపరిచినట్లు సమాచారం. మరోపక్క కారంపూడికి చెందిన కంఫోన్డర్ శివ కూడా తన సతీమణిని సర్పంచ్ బరిలో నిల్పేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది ప్రభుత్వ ఆసుపత్రిలో కంఫోన్డర్ గా పనిచేస్తూ ఇటీవలనే ఉద్యోగానికి విఆర్ఎస్ తీసుకున్నట్లు సమాచారం గ్రామంలో అందరితో మంచి పరిచయాలు ఉండటమే కాకుండా ఆదినారాయణ కాలనీలో శివాలయం నిర్మాణానికి ప్రధాన రూపకర్త కూడా శివ అనే చెప్పవచ్చు ఇలా అనేక మంది ఆశావహులు మేజర్ పంచాయతీ పీఠాన్ని దక్కించుకునేందుకు ఎవరి ప్రయత్నాలు వారు ముమ్మరం చేస్తూ ఆయా పార్టీల ద్వితీయ శ్రేణి నాయకుల చుట్టూ ప్రదర్శనలు చేస్తూ తమకే మద్దతు ఇవ్వాలని నాయకులను కోరుతున్నట్లు తెలుస్తుంది. గురజాల రెవిన్యూ డివిజన్ పరిధిలో మూడవ విడతగా ఫిబ్రవరి 17వ తేదీన ఎన్నికలు జరిపేలా ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ను జారీచేసింది ఈ మేరకు ఫిబ్రవరి 6, 7, 8 తేదీలలో నామినేషన్లు వేయవచ్చు నామినేషన్ గడువు దెగ్గర పడుతుండటంతో వైసీపీ లోని ఆశావహులు ఎమ్మెల్యే ఆశీస్సుల కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు ఏదిఏమైన ఎంతో ఆదాయం కలిగిన కారంపూడి మేజర్ పంచాయతీ పీఠం ఎవరికీ దక్కుతుందో వేచి చూద్దాం. ఇదిలాఉండగా కారంపూడి ప్రజలు మాత్రం పార్టీ గుర్తులేకుండా జరిగే ఎన్నికలు కాబట్టి మంచి వ్యక్తిని గెలిపించుకోవాలి అనే భావనలో ఉన్నట్లు ప్రజలు భావిస్తున్నారు.

# మోసపల్లె ఎల్లమ్మ తల్లి దేవస్థానం ధ్వంసం

- ఆలయం కూల్చివేత ఆటవిక చర్య బిజెపి
- కూల్చివేసిన ఆలయాన్ని పరిశీలించిన ఎస్ఐ తిప్పేస్వామి
- ఆలయ ధర్మకర్త చంద్ర పోలీసులు ఫిర్యాదు

**చిత్తూరు జనవరి 27, (ప్రజాపాలన) :** చిత్తూరు జిల్లా పీలేరు పట్టణ శివారు ప్రాంతం మదనపల్లె మార్గంలోని ప్రభుత్వ సంజయ్ గాంధీ డిగ్రీ కళాశాల సమీపంలో గల మోస పల్లి ఎల్లమ్మ తల్లి దేవాలయాన్ని దుండగులు ధ్వంసం చేశారు. – హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఈ ఆలయాన్ని ధ్వంసం చేయడం అనాగరికమని రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అధ్యక్షుడు ఏ వి సుబ్బారెడ్డి విమర్శించారు. – నిందితులు ఎవరైనా, ఎంతటివారైనా కఠినంగా శిక్షించాలని పోలీసులను డిమాండ్ చేశారు. – కూల్చివేసిన ఆలయాన్ని పీలేరు ఎస్ఐ తిప్పేస్వామి తన సిబ్బందితో పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. – 2 రోజుల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు ఆలయాన్ని కూల్చివేసిన ట్లు ఆలయ ధర్మకర్త చంద్ర తెలిపారు. – రాష్ట్రవ్యాప్తంగా పలు చోట్ల విగ్రహాలు ధ్వంసం చేయడం వంటి అనాగరిక చర్యల పరంపర కొనసాగుతున్న ఈ నేపథ్యంలో పీలేరులో ఆలయాన్ని ధ్వంసం చేసి అందులోని విగ్రహాలను దుండగులు ఎత్తుకెళ్ళడం చర్చనీయాంశమైంది. తిరిగి వేంటనే గుడి పనులను ప్రభుత్వం ప్రరంబించాలనిఏవైతే కేసులు పేడతారో వారిపైనే రాష్ట్ర ప్రభుత్వం కేసుకడుతుందనివీటిని మాని వెంటనే సరైన దోసులను శిక్ష పడేలా కృషి చేయాలని అన్నారు.

# విద్యుత్ ప్రమాదాలు జరగకుండా రైతులు, వినియోగదారులు జాగ్రత్తలు తీసుకోవాలి

*ఎస్ ఈ. కె. ఆదిశేషయ్య*

**నెల్లూరు జనవరి 27 (ప్రజాపాలన) :** విద్యుత్ వినియోగంలో రైతులు మరియు విద్యుత్ వినియోగదారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నెల్లూరు జిల్లా విద్యుత్ శాఖ సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆదిశేషయ్య పేర్కొన్నారు. స్థానిక విద్యుత్ భవన్ లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,విద్యుత్ ప్రమాదాలు జరుగకుండా రైతులు, వినియాగదారులు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. వ్యవసాయ రైతులు, రొయ్యల గుంటల రైతులు కట్టలు వేసేటపుడు విద్యుత్ లైన్స్ క్రింద వేయవద్దని తెలిపారు. ముఖ్యంగా రైతులు కాలువ కట్టలు, రొయ్యల గుంటల కట్టలు విద్యుత్ లైన్స్ కు తాకే విధంగా ఉండడం వల్ల చాల ప్రమాదాలు జరుగుతున్నాయి అని, రైతులు మేత కట్టలను నెత్తిన పెట్టుకుని కట్టల మీద వెళ్ళేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. రొయ్యల రైతులు కూడ కట్టల మీద నుండి ఏరియేటర్ లు,విమానం మరియు ఇతర సామాగ్రి తీసుకెళ్ళేటల్లుడు విద్యుత్ లైన్స్ కు తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అపార్ట్మెంట్స్, పెద్ద భవంతిలు వారు ఎర్తింగ్ ను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. రైతులు, వినియోగదారులు మీకు తెలిసి ఎక్కడైనా లైన్స్ క్రిందికి ఉండి మీ దృష్టికి వచ్చిన యెడల సంబంధిత లైన్ మాన్ కు కానీ మీ అధికారికి గాని వెంటనే సమాచారం తెలియజేయాలని కోరారు.

# నేడు అన్నమాచార్య కళామందిరంలో పురాణ గ్రంథాల ఆవిష్కరణ

**తిరుమల జనవరి 27 (ప్రజాపాలన) :** తిరుపతిలోని అన్నమాచార్య కళామందిరంలో టిటిడి పురాణ ఇతిహాస ప్రాజెక్టు ఆధ్వర్యంలో జనవరి 28వ తేదీ గురువారం సాయంత్రం 5 గంటలకు పురాణ గ్రంథాలను ఆవిష్కరించనున్నారు. ఇందులో భాగంగా మత్స్య మహాపురాణం, విష్ణు మహాపురాణం, బ్రహ్మ మహాపురాణం గ్రంథాలను భక్తులకు అందుబాటులోనికి తీసుకురానున్నారు. సనాతన ధర్మప్రచారంలో భాగంగా పురాణ ఇతిహాసాలను జనబాహుళ్యంలోకి తీసుకురావడం ద్వారా అందులోని ధర్మసూత్రాలను నేటి తరానికి తెలియజేసేందుకు టిటిడి అష్టాదశ పురాణాలను తెలుగులో అనువదించి ముద్రిస్తున్నది.

## కుల,మత,దోపిడి,కబ్జా,దౌర్జన్యదారుల పార్టీలకు ప్రత్యామ్నాయంగా జరుపు

# రాష్ట్రస్థాయి రాజకీయ విస్తృత సమావేశాన్ని జయప్రదం చేయండి

*ఆంధ్ర బహుజన ప్రజావేదిక*

**విజయవాడ, ప్రజాపాలన :** ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో బహుజన ప్రజావేదిక రాష్ట్ర అధ్యక్షులు అంపావతిని గోవిందు మాట్లాడుతూ 31.1.2021 ఆదివారం ఉదయం 10గంటలకు శ్రీశైల జగద్గురు మఠం, గౌడుసెంటర్–ఆత్మకూరు, కర్నూలు జిల్లా నందు "కుల, మత, దోపిడి, కబ్జా, దౌర్జన్యదారుల పార్టీలకు ప్రత్యామ్నాయంగా రాష్ట్ర స్థాయి రాజకీయ విస్తృత సమావేశము'' జరుపబడిను. కావున రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అభ్యుదయవాదులు అందరూ హాజరై జయప్రదం చేయాలని మనవి చేస్తున్నామన్నారు. గత 70ఏళ్ల నుంచి రాష్ట్రంలో కుల,మత, దోపిడి, కబ్జా,దౌర్జన్యదారుల పార్టీలు జనాభాలో 85శాతంపైన ఉన్న ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీలైన బహుజనులకు మాయ మాటలు చెప్పి ఓట్లు వేయించుకొని గెలిచి అధికారం చేపట్టిన తర్వాత ఒకటి, అరా సంక్షేమ పథకాల పేరుతో బహుజనులకు ఎంగిలి మెతుకులు విసిరేసినట్టు విసిరేసి తను,తన కులపోలు, తన వర్గీయులు లక్షల కోట్లు దోచుకోవడం తోపాటు, రాష్ట్రంలో ఉన్న అన్ని నామినేటెడ్ పదవులను ఏ కుల పార్టీ అధికారంలో ఉంటే ఆ కులపొల్లే ఆక్రమించుకొని అనుభవించడం జరుగుతావుంది. అలాగే ఓట్లు వేసిన బహుజనులపై యధేచ్ఛగా దాడులు, దౌర్జన్యాలు, బెదిరింపులు, అణచివేతలు, అవమానాలు, అత్యాచారాలు, హత్యలు, కుట్రలు, కుతంత్రాలు నిత్యము చేయడం జరుగుతావుంది. కాని పాలక కులాలవారు మాత్రం పైవాటికి ఏనాడు గురికాలేదు. ఒక మాటలో చెప్పాలంటే బహుజనులు దేశంలో, రాష్ట్రంలో రెండవ పౌరులుగానే జీవిస్తున్నారు. అధికార, ప్రతిపక్షాలుగా ఉంటూ ప్రజల కోసమే పొట్లాడుతున్నాయనే విధంగా నటన చేస్తూనే 60:40 నిష్పత్తి ప్రకారం అధికారాన్ని అనుభవిస్తూ బహుజనులను పచ్చిగా మోసం,దగా చేస్తున్నాయి. అదే విధంగా ఇవి (కుల,మత, దోపిడీ, కబ్జా,దౌర్జన్యదారుల పార్టీలు) అన్ని ఒకే బట్ట తాను ముక్కలు అనేందుకు అనేక వందలు ఉదాహరణలు ఉన్నాయి. ఇందులో ప్రధానంగా ఓ రెండింటిని ప్రజల దృష్టికి తెస్తున్నాం. తెలంగాణలో దిశ(ప్రియాంకరెడ్డి)ని అత్యాచారం చేసి, హత్య చేస్తే రెండు రాష్ట్రాల్లో కుల,మత,దోపిడీ,కబ్జా, దౌర్జన్యదారుల పార్టీలు, ఎల్లో మీడియా, బ్లూ మీడియాలు నిత్యము పొట్లాడుకొంటునట్లు నటిస్తున్న తమ నటనను పక్కన పెట్టి దాదాపు 12రోజుల పాటు 24గంటలు నిందితులను ఎన్ కౌంటర్ చేసేంత వరకు భీకరంగా పోరాటం చేసి, దిశ కుటుంబాన్ని కేంద్ర సహాయమంత్రి కిషన్ రెడ్డి గారు, రాష్ట్ర మంత్రులు, ప్రజాప్రతినిధులు, సినీనటులు చిరంజీవి గారు, బాలక్రిష్ణ గారు పరామర్శిస్తే, నిందితులను ఎన్ కౌంటర్ చేసినందున దిశ కుటుంబానికి న్యాయం జరిగిందని సీపీ ఐకి ఐదు దశాబ్దాలుగా న్యాయకత్వం వహిస్తున్న నారాయణ, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు పత్రికా ముఖంగా పేర్కొన్నారు. ఇక గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారైతే దిశ పేరుతో ఎకంగా చట్టాన్నే తెచ్చారు. కాని ఆ పక్కనే ఇంత కంటే ఘోరంగా దళిత మహిళ టెక్కు లక్ష్మిని, బీసీ మహిళ మానస యాదవ్ లను అత్యాచారం చేసి,చంపితే వీరు ఎవరు అవైపు కన్నెత్తి కూడా చేయలేదు.

అలాగే కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన ప్రతి బిల్లుకు ముఖ్యంగా పౌరసత్వం బిల్లు నుంచి రైతులకు వ్యతిరేకంగా ఉన్న మూడు వ్యవసాయ బిల్లులను రద్దు పరచాలని దాదాపు రెండు నెలలుగా ఢిల్లీలో రైతులు ఉద్యమం చేస్తున్న బిల్లుల వరకు వైసీపీ,టీడీపీ తన ఎంపీలకు మరి విప్పు జారిచేసి ఓట్లు వేసి అక్కడ ఒకరి మీద ఒకరు చేతులు వేసుకొని అలయ్ బలయ్ అని తిరిగి, ఇక్కడ రాష్ట్రంలో బద్ద శత్రువులుగా వ్యవహరిస్తూ ప్రజలను పచ్చిగా మోసం,దగా చేస్తున్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో రాజకీయంగా పార్టీల పేరుతో మూడు కులాల (కమ్మ,రెడ్డి,కాపు) కుమ్ములాట స్పష్టంగా కనబడుతుంది.

కనుక మనం బహుజన రాజ్యాధికారం తెచ్చుకొంటేనే జనాభా దామాషా ప్రకారం అన్ని కులాలవారికి అన్నింటిలోను సమానావకాశాలు కల్పించబడును. ఇక్కడ ఒకరు ఇచ్చేది, ఒకరు తీసుకునేది ఉండదు. ఒకరు ఇచ్చేది, ఒకరు తీసకునేది అనే పదంలోనే ఒకరకమైన జుగుప్సాకరమైనభావన కలుగుతుంది. ఎందుకంటే ఇచ్చేవ్యక్తికి, తీసుకొనే వ్యక్తి ఓటు వేసినాడు. అటువంటి ఓటు వేసిన వ్యక్తి ఆత్మాభిమానాన్ని దెబ్బతీసే విధంగా మేము ఇస్తున్నామని కించపరచడం జరుగుతావుంది. కనుక అలాంటి భావన రాకుండా అందరము అన్ని సమానంగా పంచుకొందాం. దీనికి మాతో అందరూ కలిసి రావాలని మనవి చేస్తూ,31.1.2021న కర్నూలు జిల్లా, ఆత్మకూరులో జరుపబడుతున్న "కుల,మత,దోపిడి, కబ్జా, దౌర్జన్యదారుల పార్టీలకు ప్రత్యామ్నాయంగా రాష్ట్ర స్థాయి రాజకీయ విస్తృత సమావేశాన్ని" జయప్రదం చేయాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ,అభ్యుదయవాదులు అందరికి మనవి చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అంపావతిని గోవిందు, వ్యవసాయ సైన్ టిస్ట్ సురేష్,ఏపీ బీసీ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు రమణ, గౌరవాధ్యక్షులు నరసింహారావు,బీసీ ఇంటర్ నేషనల్ ప్రధాన కార్యదర్శి అప్పారావు,అడ్వొకేట్ రాజశేఖర్, బీసీ సాధికార సమాఖ్య జయప్రకాష్, కదిరి నియోజకవర్గం కన్వీనర్ యాటగిరి ప్రసాద్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.ఆర్.హరిప్రసాద్, కదిరి టౌన్ కమిటీ కో–కన్వీనర్ దేరంగుల భాస్కర్, వెూహనరావు, పత్ర ప్రసాద్, మురళి, జోగరావు, గోవర్ధన్, శ్రీనివాస్ కుమార్, కృష్ణ, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

# ఏకగ్రీవాలను స్వాగతించండి

**విజయవాడ, జనవరి 27 (ప్రజాపాలన) :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాలను స్వాగతించాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేస్ కుమార్ స్పష్టం చేశారు. ప్రత్యేక అధికారి సంజయ్ అదే బాధ్యతలు చూస్తారన్నారు. ఏకగ్రీవాలు బలవంతంగా అవుతున్నాయా? లేదా అన్నదే పర్యవేక్షిస్తారని చెప్పారు. అయితే మొదటి ప్రాధాన్యంగా ఎన్నికలు తీసుకోవాలని సూచించారు.

తరువాత స్థానాల్లో సంక్షేమం కూడా తీసుకోవాలని, కాల్ సెంటర్ల ద్వారా ఫిర్యాదులు స్వీకరించాలని నిమ్మగడ్డ సూచించారు. వెబ్‌కాస్టింగ్‌తో ఉపయోగం లేదని, పోలింగ్ కేంద్రం చుట్టూ కొంత ప్రాంతాన్నే అది కవర్ చేస్తుందని నిమ్మగడ్డ వ్యాఖ్యానించారు. వెబ్‌కాస్టింగ్ కోసం కొత్త యాప్‌ను తీసుకువచ్చామని, ఆ యాప్ ద్వారా పోలింగ్ కేంద్రాల దగ్గర జరిగేదంతా తెలుసుకోవచ్చునని అన్నారు. రాష్ట్రంలో ఎట్టిపరిస్థితిలో వ్యాక్సినేషన్ ఆగకూడదని అన్నారు.

యాప్ ద్వారా వీడియోలతో పాటు ఎస్ఎంఎస్ కూడా పంపవచ్చునని రమేష్ కుమార్ పేర్కొన్నారు. డీజీపీ గౌతమ్ సవాంగ్ మాట్లాడుతూ వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యాక్సినేషన్‌తో పాటు ఎన్నికల నిర్వహణపై చర్చించామన్నారు. ఎన్నికల నిర్వహణలో సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించామని డీజీపీ వ్యాఖ్యానించారు.

# మధ్యాహ్న భోజన పథకం కార్మికుల ధర్నా

శ్రీకాకుళం జనవరి 27 (ప్రజాపాలన) : శ్రీకాకుళం జిల్లా స్థానిక డీఈఓ కార్యాలయం వద్ద మధ్యాహ్న భోజన పథకం కార్మికులు బుధవారం ధర్నా చేసి అనంతరం వినతిపత్రం అందజేశారు.

కరోనా వల్ల 9. నెలలుగా పనులు లేక కుటుంబ పోషణ కష్టంగా ఉందని, ప్రభుత్వం 9. నెలలకి పూర్తి వేతనం ఇవ్వాలని,ప్రతిఒక్కరికి నెలకి 7500 రూపాయలు ఇవ్వలేని. వంట సల మరమ్మతు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన పథకం యూనియన్ సెక్రెటరీ అల్లు మహాలక్ష్మి విలేకర్ల సమావేశంలో కోరారు. భోజనం వంట ఏజన్సీ సిఐటియు ఆధ్వర్యంలో బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. మా సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే ఈ ఉద్యమాన్ని తీవ్ర రూపంగా మారుతుందని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు


మాస్టర్ కీ TV
(అంబేద్కర్ TV)
జై భీం,
మీరు నాయకుడిగా ఎదగాలని అనుకుంటున్నారా...?
మీరనుకున్న వార్తలు రావాలని కోరుకుంటున్నారా...?
పెట్టుబడి లేకుండా ఆదాయం పొందాలని అనుకుంటున్నారా...?
మీరూ మీ అసెంబ్లీ నియోజకవర్గం లో
టీవీ ఛానల్ ఓనర్ గా కావాలని అనుకుంటున్నారా...?
అయితే రండి, కదలి రండీ
బహుజనాభివృద్దే.. దేశాభివృద్ధి అని నిరూపిద్దాం

1. ఈ దేశంలో ఉన్న ఫోర్త్ ఎస్టేట్ (మీడియా రంగం) బహుజనుల సమస్యల మీద ప్రచారం చేయడం లేదని మీ అందరికీ తెలుసు. దేశంలోనే మొట్ట మొదటిసారిగా విలేఖరులకు సామాజిక కార్యకర్తలకు, అంబేద్కర్, పూలే సంఘం నాయకులకు, కనీసం 100 మంది తెలిసిన గ్రూపునాయకులకు టీవీ ఛానల్ ప్రతినిధిగా / యజమానిగా అవకాశం ఇవ్వబడును.
2. జీవిత కాలంలో ఆయా అసెంబ్లీ నియోజకవర్గంలో ప్రతినిధిగా / యజమానిగా నియమించబడును.
3. ఆయా ప్రతినిధికి ప్రకటనల ఆదాయం (Advertising Revenue)లో ప్రకటనలపై 40% ఆదాయం ఇవ్వబడును.
4. వార్తలను స్వేచ్ఛాయతంగా ప్రసారం (Telecast) చేసే వీలు కల్పించబడును.

సంప్రదించండి
Tel No: 9849031420 ,9440918143, 94409 18371, 94400 53858, 93473 50692,8008840506, 9440077239, 7798832998, 76600 27678,
Office: Ambedkar TV Channel, 3rd Floor, Dault Plaza, Main Road, Besides Bata Showroom, Lakdi ka pool, Hyderabad - 500004
E- mail : ambedkartvchannel2018@gmail.com www.ambedkartv.org

ప్రజాపాలన

సంపాదకీయం

గురువారం 28 జనవరి 2021

# హక్కుగా మారిపోయిన ఇంటర్ నెట్

కరోనా వ్యాధి వల్ల సమాజంలో ఏర్పడిన పరిస్థితుల వల్ల నేడు ప్రతి ఒక్కరికి ఇంటర్ నెట్ అందుబాటులోకి తీసుకురావడం అనేది ఒక ముఖ్యమైన మానవ హక్కుగా అవతరించింది. అంతర్జాల సదుపాయం అనేది భావస్వేచ్ఛలో అంతర్భాగం. అంతర్జాలం అందు బాటులోకి రావడంవల్ల మన అభిప్రాయాలను సామాజిక మాధ్య మాల ద్వారా అందరికీ తెలియపరచడానికి అవకాశం ఉంటుంది. కరోనా వల్ల ఈ సంవత్సరంలో విద్యావిధానం మొత్తానికి ఆన్‌లైన్ వేదికలు వెన్నుదన్నుగా నిలిచాయి. ప్రస్తుత తరుణంలో మానవ మనుగడకు నీరు, నిప్పు, విద్యుత్ ఎంత అవసరమో అంతర్జాలం కూడా అంతే అవసరం. అంతర్జాలం లేకుండా ఈ రోజున మన జీవన లక్ష్యాలను చేరుకోవడం అంత సులభం కాదు. 2016 ఐక్య రాజ్య సమితి సాధారణ సమావేశంలో మానవ హక్కుల సమితి, అంతర్జాల సదుపాయం అనేది నేడు అత్యంత ముఖ్యమైనమానవ హక్కుగా అభివర్ణించింది. 2012 ఆగస్టులో అంతర్జాల సమాఖ్య నిర్వహించిన ఒక సర్వేలో పదివేల మంది పాల్గొనగా, 20 దేశాల నుండి వాళ్లల్లో 83 శాతం మంది అంతర్జాల సదుపాయాన్ని ప్రాథమిక మానవ హక్కుగా చట్టబద్ధం చేయాలని అభిప్రాయపడ్డారు. సమాజంలో ఓ గౌరవ ప్రదమైన జీవనం సాగించాలంటే ప్రాథమిక హక్కులు తప్పనిసరి. సమాజంలో వేళ్లూనుకున్న అసమానతలు, అంతరాలు, పేదరికం వంటి అనేక సమస్యలు రూపుమాపడానికి ప్రాథమిక హక్కుల వల్లే సాధ్యం. రాజ్యాంగంలోని మూడవ భాగంలో ప్రాథమిక హక్కు పొందుపరచడం జరిగింది. వ్యక్తిగత స్వేచ్ఛ, సమానత్వహక్కు, భావస్వేచ్ఛ, జీవించే హక్కు, దోపిడీ నుండి విముక్తి, మత స్వేచ్ఛ ఉద్యోగం సంపాదించే హక్కు వంటి అనేక ప్రాథమిక హక్కులు పౌరులకు మన రాజ్యాంగంకల్పిస్తోంది. కరోనా వల్ల ఏర్పడ్డ విపత్కర పరిస్థితుల వల్ల ప్రపంచ ఆర్థిక వ్యవస్థ కుదేలయ్యింది. లక్షలాది ఉద్యోగాలు ఆవిరైపోవడటంతో యువత రోడ్లపైపడ్డారు. తమ భవిష్యత్తు ఎలా ఉండబోతోందని యువతలో ఆందోళన, భయం మరింత పెరిగిపోతోంది. ఈ విపత్కర పరిస్థితుల వల్ల మార్కెట్లోని వ్యాపారాలు 50 శాతం అంతర్జాల పరమైపోయాయి. వ్యాపార, వాణిజ్యవర్గాలు కార్పొరేట్ సంస్థలు తమ కార్యకలాపాలన్నింటినీ ఆన్‌లైన్‌లో నిర్వహించడానికి ఇప్పటికే అలవాటు పడ్డాయి. ఆన్‌లైన్‌లో సమావేశాలు, సెమినార్లు నిర్వహిస్తూ తమ పనులను ముందుకు తీసుకువెళ్తున్నాయి. అంతర్జాలంలో ఇప్పటికే ఎక్కువ శాతం ఆర్థిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. రోజువారి కార్యకలాపాలు నిర్వహణకు అంతరా యాలు లేని అంతర్జాలం ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండాలి. ప్రపంచవ్యాప్తంగా సమాచార సేకరణ, దాన్ని వినియోగదారులకు అందుబాటులోకి తేవడానికి, అంతర్జాలం అత్యవసరం. లాక్‌డౌన్ వల్ల పాఠశాలలు, కళాశాలలు మూతపడటంతో అతి తక్కువ ఖర్చులో, నాణ్యమైన విద్యను ఆరు నెలలుగా అంతర్జాలం ద్వారా ఆన్‌లైన్ తరగతులను నిర్వహిస్తున్నారు. దీనివల్ల వెనుకబడిన ప్రాంతాల్లోని విద్యార్థులు తీవ్రంగా నష్టపోయారని చెప్పవచ్చు. ఇప్పటికీ దేశంలో 40 శాతం వెనుకబడిన ప్రాంతాల ప్రజలకు అంతర్జాలం అందుబాటులో లేదు. దేశంలోని ప్రతిపౌరుడికిస్వేచ్ఛగా మాట్లాడటం తమఅభిప్రాయాలు వెల్లడించడానికి హక్కులున్నాయి. ఎరవైనా సరే తమ అభిప్రాయాలను, ఆలోచనలను నోటి ద్వారా కాని, రాత ద్వారా కాని, మరే విధంగానైనా వెల్లడించే హక్కు ఉంది. రాజ్యాంగంలోని 19(1) ఆర్టికల్ ప్రకారం దేశంలో ప్రతి వ్యక్తికి తన ఆలోచనలను వ్యక్తపరించే హక్కు ఉన్నది. ఎటువంటి భయం లేకుండా స్వేచ్ఛగా తమ అభిప్రాయాలు వ్యక్తపరచవచ్చు. ఆర్టికల్ 21ఎ ప్రకారం దేశంలోని ప్రతిపౌరుడికి చదువ్కకునే హక్కు ఉంది. 14ఏళ్ల వయస్సు వరకూ చదువ్కకునే అవకాశం మన రాజ్యాంగం కల్పిస్తోంది. ఉచిత నిర్బంధ విద్యతోపాటు, అంతర్జాల సదుపాయం, ఉపాధి తప్పనిసరిగా యువతకు అందిస్తేనే సాధికా రత సాధించగలుగుతారు. ఆర్టికల్ 21 ప్రకారం రాజ్యాంగం ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత స్వేచ్ఛ ప్రసాదించింది. ఇందులోనే వ్యక్తిగత గోప్యత కూడా ఇమిడిఉంది. అంతర్జాలం ద్వారా విద్య, వ్యాపారం, వ్యక్తిగత అభివృద్ధి సాధ్యమైతే, అంతర్జాలం ద్వారా వ్యక్తిగత స్వేచ్ఛ కూడా సాధ్యమే. అందుకే 2015 నవంబరులో ఐక్యరాజ్య సమితి సమావేశం అంతర్జాల సదుపాయం పొందే హక్కును కూడా ప్రపంచంలోని ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కు అని నిర్ణయించింది. విద్యాహక్కు మాదిరిగానే అంతర్జాల హక్కును కూడా అంతర్జాతీయ రాజకీయ, పౌర ఒడం బడికలో ఆర్టికల్ 13 అత్యవసరం అని పేర్కొన్నది. సమాచారాన్ని స్వేచ్ఛగా వ్యాపింప చేయడానికి ఇది దోహదపడుతుందన్నారు. సంప్రదాయ మీడియాకు భిన్నంగా నేడు అంతర్జాలంద్వారా సమాచారాన్ని అత్యంత వేగంగా అందుకోగలుగుతున్నాం. 2016లో ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల సమాఖ్య అంతర్జాల సదుపాయాన్ని ప్రాథమిక మానవ హక్కుగా ప్రకటించింది. అభివృద్ధిచెందుతున్న దేశాలలోని ప్రజలకు అభివృద్ధి చెందే హక్కును మూడోతరం మానవ హక్కుగా ఐక్య రాజ్యసమితి ప్రకటించింది. అంతర్జాతీయ చట్టాలు కూడా మానవ హక్కులకు, అంతర్జాలసదుపాయం పొందే హక్కుకు, ఉన్న అవినా భావ సంబంధాన్ని గుర్తించాయి. 2020 అనిరుధ్‌భాసిన్ కేసులో అంతర్జాల సదుపాయం పొందే హక్కును, స్వేచ్ఛగా అందరూ సంభాషించే హక్కుగా అభిప్రాయపడింది. ఈ కేసులో అంతర్జాల సదుపాయాన్ని తృణీకరించడం, అధికారాన్ని దుర్వినియోగపరచడమే అని పేర్కొన్నది. ఆర్టికల్ 21ఎ ప్రకారం విద్యాహక్కును కలిగి ఉండటం, అదేవిధంగా 19(1) ఆర్టికల్ ప్రకారం వృత్తి, వ్యాపా రాలు కొనసాగించే హక్కు కలిగి ఉన్నామంటే అంతర్జాలం ద్వారా వాటిని నిర్వహించే హక్కుకూడా కలిగి ఉండటమే. కేరళ ప్రభుత్వా నికి వ్యతిరేకంగా వేసిన ఒక కేసులో అంతర్జాల సదుపాయం పొందేహక్కు, వ్యక్తి గత గోప్యతలో అంతర్భాగమే అని ఆ రాష్ట్ర కోర్టు స్పష్టంచేసింది. అదే కేసులో కళాశాలలు మౌలిక వసతుల కొరతతో విద్యార్థులను వివక్షకు గురిచేయడం నేరమని పేర్కొన్నది. అంతర్జాల సదుపాయం పొందేహక్కు, జీవించే హక్కు, వ్యక్తిగత స్వేచ్ఛవంటి వాటిలో అంతర్లీనంగా దాగి ఉంటుందనేది తోసిపుచ్చ లేనివాస్తవం. అంతర్జాలం అందుబాటులో ఉండటం వల్ల పౌరులు తమ అభిప్రా యాలను అంతర్జాతీయ వేదికలపై పంచుకోవడానికి అవకాశం ఉంటుంది.

మన రాజ్యాంగంలోని స్వర్ణత్రికోణంలో 21, 19,14 అధికరణ, వ్యక్తిగత స్వేచ్ఛ, భావప్రకటన, సమానత్వపు హక్కు లను ప్రసాదిస్తున్నాయి. కాని అంతర్జాలం అందుబాటులో లేక సమాజంలోని ఒకవర్గం మాత్రమే అంతర్జాలఫలాలను అను భవిస్తుంటే రాజ్యాంగంలోని అధికరణలను ధిక్కరించినట్లే. డిజిటల్ అసమానతలను ప్రోత్సహించినట్లే. మొదటి నుండి రాష్ట్రప్రభుత్వం కుల, మత, వర్ణ, అసమానతలను రూపుమాపే దిశగా పాలన కొనసాగిస్తోంది. ఇప్పుడు డిజిటల్ అంతరాయం లేకుండా ఉండటానికి రాష్ట్రంలోని అన్ని గ్రామాలకు అంతర్జాల సౌకర్యం కల్పించడానికి నడుం బిగించింది. ప్రతి గ్రామానికి భూగర్భ కేబుళ్ల ద్వారా అంతర్జాల కేంద్రాన్ని ఏర్పాటు చేయబోతున్నారు. గ్రామ సచివాలయాల్లో డిజిటల్‌లైబ్రరీని ఒకదాన్ని స్థాపించి గ్రామీణ యువతకు అంతర్జాల సేవలు అందుబాటులోకి తేనున్నారు.


# విస్తరిస్తున్న అసమానతల వైరస్

ప్రపంచ కుబేరులు, వారి రాజకీయ ప్రతినిధులు, బ్యాంకర్లు స్విట్జర్లాండ్ లోని పర్వతప్రాంత విడిది దావోస్‌లో ప్రపంచ ఆర్థిక వేదిక (డబ్ల్యుఇఎఫ్) పేరుతో సమావేశమైన రోజునే అంతర్జాతీయ చారిటీ ట్రస్టు 'ఆక్స్‌ఫామ్' విడుదల చేసిన నివేదిక అనేక చేదు నిజాలను బయటపెట్టింది. కరోనా మహమ్మారి కరాళనృత్యం చేస్తున్న తరుణంలో భారతదేశంలోని వందమంది శతకోటీశ్వరుల వద్ద రూ. 12,97,822 కోట్ల మేర అదనపు సంపద పోగు పడింది. ఈ సంపదను 13.8 కోట్ల మంది నిరుపేద భారతీయులకు పంచితే ఒక్కొక్కరికి 94,045 రూపాయలు చొప్పున వస్తుంది. మరీ దిగ్భ్రాంతిగొలిపే అంశమేమిటంటే దేశంలోనే అత్యంత సంపన్నుడైన రిలయన్స్ అధినేత ముఖేష్ అంబాని సంపాదన ఒక గంటకు రూ.90 కోట్లు. ఒక్క చెమట చుక్క కూడా రాల్చని ఈ అపర కుబేరుడు ఒక సెకనులో ఆర్జిం చిన డబ్బును అంతగా నైపుణ్యం లేని ఒక సాధారణ కార్మికుడు సంపాదించాలంటే కనీసం మూడు సంవత్సరాలు పడుతుందట. అదే ఒక గంటలో అంబానీ సంపా దించినదాన్ని అందుకోవాలంటే పది వేల సంవత్సరాలు పడుతుందట. ఒక వైపు కోట్లాదిమంది పేదలు బతుకు భారమై ఈసురోమని అంటుంటే మరోవైపు అపర కుబేరుల వద్ద సంపద గుట్టలు గుట్టలుగా పోగుపడుతున్నది. ఈ అసమానతల వైరస్ కరోనా మహమ్మారి కంటే ప్రమాదకరమైనదని ఆక్స్‌ఫామ్ చేసిన హెచ్చరిక వాస్తవ పరిస్థితికి తగినట్టుగా ఉన్నది. కరోనా వైరస్ విజృంభిస్తున్న కాలంలో అంటే గత మార్చి నుండి ఇప్పటివరకు ప్రభుత్వం అనుసరించిన విధానాలు ఈ అసమానతలకు ఎలా ఆజ్యం పోశాయో ఇప్పటికే అనేక రిపోర్టులు, సర్వేలు తెలియజేశాయి. దేశంలోని అత్యంత కుబేరులుగా ఉన్న మొదటి 11 మంది ఆర్జించిన సంపదపై ఒక శాతం పన్ను విధించినా, ఆ డబ్బుతో జనఔషధి మందులను పేద, మధ్యతరగతి ప్రజలకు చాలా చౌకగా అందుబాటులో ఉంచవచ్చు. కరోనా సమయంలో విధించిన లాక్‌డౌన్ మూలంగా ఒక్క ఏప్రిల్ నెలలోనే గంటకు లక్షా డెబ్బై వేల మంది సాధారణ పౌరులు ఉపాధి కోల్పోయారు. ఆ సమయంలో శత కోటీశ్వరుల వద్ద సంపద 35 శాతం మేర పెరిగినట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఉపాధి లేక, ఆకలి దప్పులను తట్టుకోలేక వలస కార్మికులు కాలినడకన వందలవేల కిలోమీటర్లు ప్రయాణం సాగిస్తే వారిని ఆదుకోడానికి ఎలాంటి సహాయక చర్యలూ చేపట్టని మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు మాత్రం దండిగా లాభాలు చేకూర్చేందుకు పలు రాయితీలు ఇచ్చింది. ఆత్మ నిర్భర్ భారత్ పేరుతో ప్రకటించిన రూ. 20 లక్షల కోట్ల ప్యాకేజీలో అసంఖ్యాక ప్రజానీకానికి వెచ్చించింది రూ. రెండు లక్షల కోట్లు మాత్రమే. తక్కినదంతా బడా కార్పొరేట్ల బొక్కసాలు నింపడానికే సరిపోయింది. ఇది చాలదనట్టు రైల్వే, విమానాశ్రయాలు, ఓడరేవులు, బొగ్గు గనులు వంటి కీల కమైన రంగాలను ప్రైవేటుకు ధారాదత్తం చేసేందుకు పూనుకుంది. పెట్టుబడిదారుల దోపిడీ యథేచ్ఛగా సాగించేందుకు వీలుగా 44 కార్మిక చట్టాలను చుట్టచుట్టి నాలుగు లేబర్ కోడ్‌లుగా కుదించేసింది. ఇంకోవైపు దేశంలో 60 శాతం మందికి జీవనాధారంగా ఉన్న వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు అప్పగించేందుకు అత్యంత నిరంకుశంగా మూడు వ్యవసాయ చట్టాలను తీసుకొచ్చింది. విద్య, ఆరోగ్యం వంటి మౌలిక రంగాలపై ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించింది. ఆర్థిక అసమానతలు ఇంతగా పెరిగిపోవడానికి కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఈ ముదనష్టపు విధానాలే కారణం. నయా ఉదారవాద విధానాలు అనుసరించిన చోటల్లా ఆర్థిక అసమానతలు తీవ్రరూపం దాల్చుతున్నాయి. ప్రపంచంలో అతి పెద్ద తిమింగలాలైన వాల్‌మార్ట్, షెల్, యాపిల్ వంటి పది బహుళజాతి కంపెనీల ఆదాయం ప్రపంచం లోని నూట ఎనభై దేశాల్లో ప్రభుత్వాలు ఆర్జించే ఆదాయంతో సమానం. ఈ సంపదనంతా సమాజ పరం చేసిననాడు పేదరికం, ఆకలి, నిరుద్యోగం వంటి సమస్యలను పారదోలవచ్చు. సకల అనర్థాలకూ మూలమైన నయా ఉదారవాద విధానాలకు ప్రపంచవ్యాపితంగా ప్రతిఘటన పెరుగుతున్నది. కరోనా తరువాత ఈ ప్రతిఘటన మరింత వేగం పుంజుకున్నది. స్వాతంత్ర్యానంతర భారత దేశ చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న రైతాంగ ఉద్యమాన్ని ఈ నేపథ్యంలోనే చూడాలి. ఆర్థిక అసమానతలు అనే ఈ వైరస్‌కు మూలమైన నయా ఉదార విధానాలను వెనక్కి తీసుకునేందుకు పెట్టుబడిదారీ ప్రభుత్వాలు అంగీకరించవు. వాటిని తిప్పికొట్టేందకు ప్రజా పోరాటాలను ఉధృతం చేయడమే మార్గం.

# 'పంచాయితీ'లో రాజ్యాంగ న్యాయం

మెజారిటీ ఎంత అన్నది ముఖ్యం కాదు. పాలన ఎలా ఉన్నదన్నది ముఖ్యం. మెజారిటీ ప్రభుత్వం అయినా, సంకీర్ణ ప్రభుత్వం అయినా పాలన రాజ్యాంగ బద్ధంగా సాగాలి. రాజ్యాంగానికి/రూల్ ఆఫ్ లాకి విరుద్ధంగా ప్రవర్తిస్తే కోర్టులు తప్పకుండా జోక్యం చేసుకొంటాయి. నిరంకుశ పాలకులను ఊహించే రాజ్యాంగ రూపకర్తలు వ్యవస్థలను ఏర్పాటు చేసి, వాటికి స్వతంత్ర ప్రతిపత్తిని కల్పించారు. అందుకే రాజ్యాంగ విలువలకు తిలోదకాలు ఇచ్చి వ్యవస్థలన్నిటినీ తనకు విధేయంగా మార్చుకోవాలన్న వైసీపీ ప్రయత్నాలు ఇలా బెడిసికొడుతున్నాయి. 'నాకు 151మంది ఎమ్మెల్యేలు ఉన్నారు, నేను ఏం చేసినా చెల్లుతుంది' అన్న అహంకారంతో పంతానికి పోయి సమస్యలు కొనితెచ్చుకొన్నది జగన్ ప్రభుత్వం. బహుశా భారతదేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వమూ హైకోర్టు, సుప్రీంకోర్టులతో ఈ స్థాయిలో తలంటించుకొన్న పరిస్థితి లేదు. రాష్ట్రంలో శిశుపాలుడి లెక్కను దాటాయి జగన్ తప్పులు. ప్రమాణస్వీకారం రోజున దేశంలోనే అత్యుత్తమ ముఖ్యమంత్రిగా పేరుతెచ్చుకొంటానని బులిపించారు. కానీ కోర్టులతో చీవాట్లు తినడంలో మాత్రమే ప్రతిభ కనపడుతోంది. విద్యుత్తు కొనుగోలు ఒప్పందాల సమీక్ష అంశంతో మొదలైన చివాట్లు, నేడు స్థానిక సంస్థల నిర్వహణను అడ్డుకోవడం వరకు కొనసాగుతూనే ఉన్నాయి. అయినా నవ్వి పోదురు నాకేమిటి సిగ్గు అన్న విధంగా వ్యవహరిస్తున్నారు. న్యాయ వ్యవస్థ నేడు నిష్పక్షపాతంగా వ్యవహరించబట్టి సరిపోయింది, లేకుంటే రాజ్యాంగ విలువలను నేలమట్టం చేసేవారే!

స్థానిక సంస్థల ఎన్నికలు జరగకుండా ఎన్నో సాకులు చూపి అడ్డుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం, ఉద్యోగులు చేసిన ప్రయత్నాన్ని సర్వోన్నత న్యాయస్థానం అడ్డుకొని రాజ్యాంగ స్ఫూర్తికి పట్టం కట్టింది. న్యాయస్థానం తీర్పు స్థానిక సంస్థలకు జవజీవాలను కల్పించింది. స్థానిక ఎన్నికల నిర్వహణలో రాష్ట్ర ప్రభుత్వ పలాయన వాదం ఫలించలేదు. ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మ లాంటి స్థానిక ఎన్నికలను ఎగవేద్దామని అనేక ఎత్తులు వేసింది వైసీపీ ప్రభుత్వం. రాజకీయ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో ఎన్నికల సమరం నుంచి తప్పించుకోవడానికి విశ్వప్రయత్నం చేసింది. ఒక రాజకీయ పక్షం ఎంత శక్తివంతమైనది అయినా కావచ్చుబీ కానీ రాజ్యాంగం కన్నా శక్తివంతమైనది కాదని సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ద్వారా మరొకసారి ఋజువైంది. ప్రభుత్వం, ఉద్యోగ సంఘాలు వల్లె వేసిన కుంటి సాకులు సహేతుకంగా లేవంటూ దేశ సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు పాలక శ్రేణికి జ్ఞానభోధలాంటిది.




ఏడాదిగా రాజ్యాంగ వ్యవస్థపై రాజకీయ యుద్ధం చేస్తూ వస్తోంది వైసీపీ ప్రభుత్వం. ఎన్నికల నిర్వహణను పెనుదుమారంగా మార్చింది. గత ఏడాది మార్చిలో కరోనా తీవ్రత దృష్ట్యా ఎన్నికలను వాయిదా వెయ్యడంపై అక్కసు వెళ్లగక్కుతూ ఎన్నికల కమిషనర్?నే అనుచితంగా సాగనంపే ప్రయత్నం చేసి భంగపడింది. ఇప్పుడు ఎన్నికల నిర్వహణకు పూనుకొంటే అడుగడుగునా అడ్డుపడుతూ న్యాయస్థానంతో తలంటించుకొని గౌరవాన్ని దిగజార్చుకున్నది. ప్రభుత్వ సంకుచిత రాజకీయాన్ని గ్రహించిన సర్వోన్నత న్యాయస్థానం ఎన్నికల కమిషనర్‌దే అంతిమ నిర్ణయం అనీ, రాజ్యాంగానికి లోబడే ఎన్నికల కమిషన్ నోటిపికేషన్ జారీ చేసినందున ఎన్నికలు నిర్వహించి తీరాలని తేల్చి చెప్పింది.

రాష్ట్ర ఎన్నికల సంఘం స్థానిక ఎన్నికల నిర్వహణకై జారీ చేసిన షెడ్యూల్ని సమర్థిస్తూ హైకోర్టు జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం, ఉద్యోగ సంఘాలు, వైద్య సంఘాలు విడివిడిగా దాఖలు చేసిన పిటిషన్లు అన్నింటినీ సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేయడం అభినందనీయం. ఆ పిటిషన్లపై ఎక్కువగా విచారణ చెయ్యవలసింది ఏమీ లేదనీ, రాజ్యాంగబద్ధులైనవారు ఏం చెయ్యాలో న్యాయస్థానాలు చెప్పవలసిన అవసరం లేదనీ తీవ్రమైన వ్యాఖ్యలు చేయటమేగాక, ఉద్యోగులు విధులు నిర్వహించకుండా ఇలాంటి పిటిషన్లు దాఖలు చెయ్యడం ప్రమాదకరమని వ్యాఖ్యానించటం ఉద్యోగ సంఘాలకు చెంపపెట్టు లాంటిది. కరోనా టీకా సాకుతో ఎన్నికల్లో పాల్గొనడం సాధ్యం కాదని చెప్పినా వారి పప్పులు ఉడకలేదు. ఎన్నికల వాయిదాకు కరోనా టీకాలు కారణం కాదనీ, ప్రస్తుత పరిస్థితులు రెండు వ్యవస్థల మధ్య అహంకార యుద్ధానికి దారితీసినట్లు కనిపిస్తోందనీ, అందులో తాము భాగస్వాములు కాదలుచుకోలేదని న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎన్నికల సంఘం అనుచితంగా వ్యవహరించిందని ఉద్యోగ సంఘాలు కమిష?న్‌కి వ్యతిరేకంగా చేసిన తీర్మానాన్ని న్యాయస్థానం తీవ్రంగా తప్పుపట్టింది. రాష్ట్ర ఎన్నికల సంఘం పిలిచినా ఉద్యోగులు సమావేశానికి హాజరుకాకపోవడం అరాచకమని వ్యాఖ్యానించింది. ఎన్నికల నిర్వహణకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘానికి, రాష్ట్ర ఎన్నికల సంఘానికి ఒకే విధమైన అధికారాలుంటాయని గతంలోనే సుప్రీం కోర్టు వివరణాత్మకంగా స్పందించింది. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించాలి అన్న దానిపై రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రభుత్వంతో మాట్లాడితే సరిపోతుందని, కానీ అనుమతి పొందాల్సిన అవసరంలేదని ఎన్నికల సంఘానికి విశేష అధికారాలను దఖలు పరిచింది రాజ్యాంగం. స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రాజ్యాంగ నిబంధనలకు లోబడి తగిన సవరణలను రాష్ట్ర శాసనసభ చేయగల వీలుందన్న 243-కె అధికరణ కింద ఎన్నికల నిర్వహణపై సమస్త అధికారాలను రాష్ట్ర ఎన్నికల సంఘానికే కట్టబెట్టింది. దాన్ని కూడా తిరగ తోడేలా రాష్ట్ర ప్రభుత్వం అనుమతి అవసరం అని అసెంబ్లీలో తీర్మానం చేసి రాజ్యాంగ స్ఫూర్తికి, సంప్రదాయాలకు తూట్లు పొడిచారు. స్థానిక ఎన్నికల నిర్వహణలో ఎన్నికల సంఘానికి సహకరించేది లేదని అఖిల భారత సర్వీసు అధికారులు, ఉద్యోగ సంఘాలు ఒక తాటి మీదకు రావడం దారుణం. శాసన, కార్యనిర్వాహక వ్యవస్థలు ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా వ్యవహరించడం కనీవినీ ఎరుగనిది. ఏ వ్యక్తి, ఏ వ్యవస్థ, ఏ ప్రభుత్వం అయినా రాజ్యాంగానికి లోబడి నడుచుకోవాల్సిందే. కాదని కయ్యానికి కాలు దువ్వితే ఈ విధంగానే కోర్టుల చేత చివాట్లు తింటూ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.

అఖిల భారత సర్వీసు అధికారులు సర్వీసులో చేరే ముందు రాజ్యాంగాన్ని, చట్టాలను కాపాడతామని ప్రమాణం చేస్తారు. కానీ నేడు వారే రాజ్యాంగ నిబంధనలను పాటించాల్సిన అవసరాన్ని గుర్తించకపోవడం బాధాకరం. ఏ ప్రభుత్వమూ శాశ్వతం కాదు. ప్రభుత్వాలు ఐదేళ్లకొకసారి మారుతుంటాయి. ఐఎఎస్ అధికారులు మాత్రం 60 ఏళ్ళ దాకా పదవుల్లో కొనసాగుతారు. వీరికి రాజ్యాంగ నిర్మాతలు కల్పించిన హక్కులు, అధికారాలు సామాన్యమైనవి కావు. కీలక సమయాల్లో విచక్షణాధికారాలతో నిర్ణయాలు తీసుకొనే వెసులుబాటును వీరికి రాజ్యాంగం కల్పించింది. కానీ చట్టానికి, రాజ్యాంగానికి వ్యతిరేకంగా బాధ్యత లేకుండా పనిచేస్తూ, వ్యక్తి గుర్తింపు కోసం, ప్రమోషన్లకోసం రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తున్నారు.

ఎన్నికల సంఘం విధి నిర్వహణకు అధికార యంత్రాంగం సహకరించని పరిస్థితి దేశంలో ఎక్కడా లేదు. ఎన్నికల నిర్వహణకై ఎన్నికల సంఘానికి రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన అధికారాలను ప్రభుత్వం, అధికారులు ధిక్కరించిన చరిత్ర దేశంలో మునుపు లేదు. న్యాయమూర్తులపై, ఎన్నికల సంఘంపై కులం పేరుతో విషం కక్కడం ముఖ్యమంత్రి స్థాయిలో ఎక్కడా జరగలేదు. రాజ్యాంగానికి లోబడి పనిచేస్తామని చేసిన ప్రమాణాన్ని ఉద్యోగులు, అధికారులు గుర్తు చేసుకోవాలి. రాజ్యాంగ, ప్రజాస్వామ్య, చట్ట వ్యతిరేక చర్యలను ప్రజలే ప్రశ్నిస్తారు. జగన్మోహన్ రెడ్డి ఫాసిస్టు పాలనకు ప్రజలే బుద్ధి చెబుతారు. ఇప్పటికైనా ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పూర్తి సహకారాన్ని అందించాలి. ప్రభుత్వం కూడా ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో ఎన్నికల కమిషన్‌కు సంపూర్ణ సహకారాన్ని అందించాలి. పోలీసు యంత్రాంగం, ఇతర సిబ్బంది ఎలాంటి వివక్షత లేకుండా తమ వంతు కృషి చెయ్యాలి. అందరూ అహం వీడి ఈ అనుభవాన్ని గుణపాఠంగా తీసుకోవాలి.

## పేదల పెన్నిధి డా. చతుర్వేదుల సీతారామశాస్త్రి



**సత్తెనపల్లి, ప్రజాపాలన :** డాక్టర్ గా పేరు పొందిన డాక్టర్ చతుర్వేదుల సీతారామశాస్త్రి గారి 51 వ వర్ధంతి సందర్భంగా తాలూకా సెంటర్ లోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం సత్తెనపల్లి మార్కెట్ యాడ్ మాజీ చైర్మన్ సయ్యద్ పెద కరిముల్లా మాట్లాడుతూ శాస్త్రి గారు డాక్టర్ గా ప్రజా నాయకుడిగా ఎల్లప్పుడూ తనను నమ్ముకున్న బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్నారు ఆరోజుల్లో కలరా మహమ్మారి తో ప్రజలు బాధపడుతుంటే తను పెళ్లి కొడుకు గా ఉండి తన కర్తవ్యాన్ని మర్చిపోకుండా పెళ్లి బట్టలలో వచ్చి సత్తెనపల్లి పట్టణ ప్రజలకు వైద్య సేవలు అందించి ఎన్నో ప్రాణాలు కాపాడాలని మా పెద్దలు చెబుతుంటారు నిజానికి ఇలాంటి మహనీయుని వర్ధంతి కార్యక్రమంలో పాల్గొనడం అదృష్టంగా భావిస్తూన్నం అని కొనియాడారు. పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి షేక్ మస్తాన్ వలి. ప్రముఖ కాంగ్రెస్ నాయకులు షేక్ చాన్ భాషా. ప్రముఖ న్యాయవాది బగ్గి నరసింహారావు సిపిఐ నాయకులు నరిశెటి తాండవ., శాస్త్రి అభిమానులు పాల్గొన్నారు.

# మండలంలో హాట్ టాపిక్‌గా మారిన రాజకీయాలు

- సర్పంచ్ పీఠం కోసం ఆశావహుల పోటాపోటీ
- ఇప్పటికే ద్వితీయస్థాయి నేతల చుట్టూ ప్రదర్శనలు చేస్తున్న ఆశవహులు




**కారంపూడి, ప్రజాపాలన :** మేజర్ పంచాయతీ కారంపూడి గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రభుత్వం ఎస్టీ మహిళకు రిజర్వు చేసింది ఆదాయం కలిగిన పంచాయతీ కావటంతో ఆశావహుల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది సర్పంచ్ పీఠాన్ని దక్కించుకునేందుకు ఇప్పటికే కొందరు ఆశావహులు వివిధ పార్టీల ద్వితీయ శ్రేణి నాయకుల చుట్టూ ప్రదర్శనలు చేస్తూ తమకే మద్దతూ ఇవ్వాలని ఎవరికీ వారు కోరుతున్నట్లు సమాచారం అధికార పార్టీ వైసీపీ లో ఇప్పటికే రెండు పేర్లు ప్రచారంలోకి వచ్చాయి వైసీపీ తరపున పోటీచేసేందుకు తేజావత్. తేజానాయక్ తన సతీమణిని సర్పంచ్ బరిలో దింపేందుకు రంగం సిద్ధం చేసినట్లు సమాచారం మరో పక్క అదే పార్టీకి చెందిన మాజీ సర్పంచ్ కంప. నాగరాజు తన సతీమణిని రంగంలో దింపేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నారు ఇద్దరు గిరిజన నాయకులు ఎమ్మెల్యే ఆశీస్సుల కోసం బాలప్రదర్శనకు సిద్ధం అవుతున్నట్లు విశ్వసనీయ సమాచారం వీరిద్దరిలో ఎమ్మెల్యే ఆశీస్సులు ఎవరికీ దక్కుతాయా అనేది వేచి చూద్దాం. తేజనాయక్ కారంపూడిలో రైతు నాయకుడిగా అన్నివర్గాలకు సుపరిచితుడు అన్ని వర్గాల ప్రజలతో మంచి సత్సంబంధాలు కలిగి ఉన్నాయి వైసీపీ ముఖ్యనేతలతో కూడా మంచి సంబంధాలు ఉన్నట్లు తెలుస్తుంది మరో పక్క కంప.నాగరాజు మాజీ సర్పంచ్ గా గ్రామంలో అందరికి సుపరిచితుడే వీరిలో ఎమ్మెల్యే ఆశీస్సులు ఎవరికీ దక్కుతాయా అనేది వేచి చూడాల్సిఉంది మరోపక్క తెలుగుదేశం పార్టీ తరపున మాజీ ఎంపిపి రామావత్. నాగుల్ నాయక్ తన సతీమణిని బరిలో దింపేందుకు వ్యూహరచన చేస్తున్నట్లు సమాచారం ఈ మేరకు తెలుగుదేశం పార్టీ అధిష్టానాన్ని కూడా తను పోటీ చేస్తున్న విషయాన్నీ తెలియపరిచినట్లు సమాచారం మరోపక్క కారంపూడికి చెందిన కంఫోన్డర్ శివ కూడా తన సతీమణిని సర్పంచ్ బరిలో నిల్పేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తుంది ప్రభుత్వఆసుపత్రి లో కంఫోన్డర్ గా పనిచేస్తూ ఇటీవలనే ఉద్యోగానికి విఆర్ఎస్ తీసుకున్నట్లు సమాచారం గ్రామంలో అందరితో మంచి పరిచయాలు ఉండటమే కాకుండా ఆదినారాయణ కాలనీలో శివాలయం నిర్మాణానికి ప్రధాన రూపకర్త కూడా శివ అనే చెప్పవచ్చు ఇలా అనేక మంది ఆశావహులు మేజర్ పంచాయతీ పీఠాన్ని దక్కించుకునేందుకు ఎవరి ప్రయత్నాలు వారు ముమ్మరం చేస్తూ ఆయా పార్టీల ద్వితీయ శ్రేణి నాయకుల చుట్టూ ప్రదర్శనలు చేస్తూ తమకే మద్దతు ఇవ్వాలని నాయకులను కోరుతున్నట్లు తెలుస్తుంది గురజాల రెవిన్యూ డివిజన్ పరిధిలో మూడవ విడతగా ఫిబ్రవరి 17వ తేదీన ఎన్నికలు జరి పేలా ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ ను జారీచేసింది ఈ మేరకు ఫిబ్రవరి 6, 7, 8 తేదీలలో నామినేషన్లు వేయవచ్చు నామినేషన్ గడువు దెగ్గర పడుతుండటంతో వైసీపీ లోని ఆశావహులు ఎమ్మెల్యే ఆశీస్సుల కోసం గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు ఏదిఏమైన ఎంతో ఆదాయం కలిగిన కారంపూడి మేజర్ పంచాయతీ పీఠం ఎవరికీ దక్కుతుందో వేచి చూద్దాం. ఇదిలాఉండగా కారంపూడి ప్రజలు మాత్రం పార్టీ గుర్తులేకుండా జరిగే ఎన్నికలు కాబట్టి మంచి వ్యక్తిని గెలిపించుకోవాలి అనే భావనలో ఉన్నట్లు ప్రజలు భావిస్తున్నారు.




## ఎన్నికల నియమావళిపై అవగాహన సమావేశం

ఎస్ ఐ గల్లా రవికృష్ణ



**కారంపూడి, ప్రజాపాలన :** పట్టణ పోలీస్ స్టేషన్‌లో బుధవారం సిబ్బందికి ఎన్నికల నియమావళి, శాంతి భద్రతలు పై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై గల్లా రవికృష్ణ మాట్లాడుతూ ప్రజలకి ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంత వాతావరణం ఉండాలని శాంతి భద్రతల విషయంలో జాగ్రత్తలు వహించాలని తమ సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రైవర్లు వాహనం నడిపే సమయంలో ఏకాగ్రతతో ఉండాలి





**నరసరావుపేట, ప్రజాపాలన :** డ్రైవర్లు వాహనం నడిపేటప్పుడు ఏకాగ్రతతో ఉండాలని నరసరావుపేట వెహికల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ అన్నారు. నరసరావుపేటలో ఏపీఎస్ ఆర్టీసీ డిపో లో డిపో మేనేజర్ అబ్దుల్ సలామ్ నిర్వహించిన భద్రతా వారోత్సవాల లో ముఖ్య అతిథిగా వెహికల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ పాల్గొన్నారు. ఏపీఎస్ఆర్టీసీ నరసరావుపేట డిపో గ్యారేజీ నందు 32వ రోడ్డు భద్రతా మాసో త్సవాల కార్యక్రమం బుధవారం ప్రారంభించటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ బి అనిల్ కుమార్ విచ్చేసి రోడ్డు భద్రత గురించి సూచనలు సలహాలు తెలియజేశా రు. ముఖ్యం గా డ్రైవర్లు వాహనం నడిపేటప్పుడు ఏకాగ్రత చాలా అవసరం అని అది లోపిస్తే ప్రమాదాలు జరగడానికి అవకాశం ఎక్కు వ అని అన్నారు. టూవీలర్ నడిపేవాళ్ళు తప్పనిసరిగా హెల్మెట్ పెట్టుకోవాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో అన్ని యూనియన్ల నాయకులు ,సూపర్వైజ ర్లు, డ్రైవర్లు మరియుగ్యారేజీ కార్మికులు పాల్గొన్నారు. ఈ సభకు డిపో మేనేజర్ ఎస్.కె అబ్దుల్ సలామ్ అధ్యక్షత వహించారు. సభ అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ నరసరావు పేట డిపో మేనేజర్ యెస్. కె.అబ్దుల్ సలామ్ ధన్యవాదాలు తెలిపారు.

## రోడ్డు భద్రత ప్రమాణాలు పాటించాలి :సిఐ



**పొన్నూరు, ప్రజాపాలన :** స్థానిక ఆర్టీసీ డిపోలో బుధవారం 32 వ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పొన్నూరు అర్బన్ సిఐ శరత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ వాహనాలు నడిపేటప్పుడు డ్రైవర్లు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దృష్టంతా వాహనం నడపడం పైనే ఉండాలని చెప్పారు. ఈ సందర్భంగా జీరో ప్రమాదాలు నమోదు చేసిన డ్రైవర్లకు అభినందించారు. నగదు పురస్కారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ రామారావు సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల ప్రవర్తనా నియమావళిపై అవగాహన కార్యక్రమం



**పొన్నూరు, ప్రజాపాలన :** రానున్న గ్రామ పంచాయతీ ఎన్నికల దృష్ట్యా సజావుగా సాగేందుకు తగు జాగ్రత్తలు వహించాలని పొన్నూరు రూరల్ సిఐ శ్రీనివాస్ సూచించారు. బుధవారం రూరల్ పోలీస్ స్టేషన్లో జరిగిన సమావేశంలో ఆయన సిబ్బంది ,మహిళా సంరక్షణ కార్యదర్శులకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి సంబంధిత అంశ్యాలపై అవగాహన కల్పించారు. శాంతి భద్రతలు విఘాతం కలిగకుండా ఉండేలా గట్టి జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్సై భాగ్య రాజు ,సిబ్బంది ,మహిళా సంరక్షణ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మద్యం విక్రయిస్తున్న ఇద్దరు అరెస్ట్



**పొన్నూరు, ప్రజాపాలన :** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసిన సంఘటన పొన్నూరు సెబ్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సెబ్ అధికారి తెలిపిన వివరాలు ప్రభుత్వ ఆదేశాల మేరకు బెల్ట్ షాపులపై మంగళవారం రాత్రి జరిపిన దాడుల్లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న గాజులపాలెం కు చెందిన ఏలూరి మల్లికార్జున రావు ను అదుపులోకి తీసుకొని అతని నుంచి 9 ఖ్వార్టర్ లు స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా కాకుమాను మండలం పాంద్రపాడు గ్రామంలో జరిగిన దాడుల్లో షేక్. ఖాజా సాహెబ్ ను అదుపులోకి తీసుకొని అతని నుంచి 12 క్వార్టర్ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. దీనిపై ఎక్ససైజ్ చట్ట ప్రకారం కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరచినట్లు ఎస్సై గోరంట్ల శివరామ ప్రసాద్ తెలిపారు.

# నరసరావుపేట ప్రజలు ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డిని గెలిపించుకోవటం అదృష్టం

మాచర్ల ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

- నరసరావుపేట పట్టణం డీఎస్ఏ స్టేడియం నందు శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న "గోపిరెడ్డి
- వెంటేశ్వరరెడ్డి మెమోరియల్ జాతీయ స్థాయి ఒంగోలు జాతి వృషభ రాజుల బండలాగుడు ప్రదర్శన మరియు ఆవుల అందాల ప్రదర్శన" కార్యక్రమం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్, మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి
- న్యూ కేటగిరీ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన పిన్నెల్లి రామకృష్ణారెడ్డి,గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి .



**నరసరావుపేట, జనవరి 27 (ప్రజా పాలన) :** నరసరావుపేట పట్టణం నందు శాసనసభ్యులు డా.గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో వారి ప్రోద్భలం తో గోపిరెడ్డి వెంటేశ్వరరెడ్డి మెమోరియల్ జాతీయ స్థాయి ఒంగోలు జాతి వృషభ రాజుల బండలాగుడు ప్రదర్శన మరియు ఆవుల అందాల ప్రదర్శన కార్యక్రమంలో ది.23-01-2021 నుండి 29-01-2021 వరకు అంగరంగ వైభవంగా జరుగుతూన్న నేపద్యంలో బుధవారం ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా మాచర్ల శాసనసభ్యులు,ప్రభుత్వ విప్ శ్రీ పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి పాల్గొన్నారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో పిన్నెల్లి రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో పాల్గొనటం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ముఖ్యంగా రైతులు చాలా సంతోషంగా ఉన్నారని, మా అందరివి కూడా గ్రామీణ ప్రాంతాల వారమేనని అన్నారు. తక్కువ ఖర్చుతో ఆధునిక వ్యవసాయ విధానాలు అమలు చేస్తామని,గతంతో పోల్చుకుంటే అధికంగా రైతులు ఈ పోటీలకు రావటం చాలా ఆనందంగా ఉందని, వైస్సార్సీపీ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వం అని అన్నారు.

నరసరావుపేట కు గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ని శాసనసభ్యులుగా ఎన్నుకోవడం మీ అదృష్టం అని, మరల 2024 లో కూడా ఇంతకు మించి మెజారిటీ తో గెలిపించి వారిని దీవించండి నరసరావుపేట ను అభివృద్ధి పథంలో నడిపించుకోండని అన్నారు. నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో అందరు శాసనసభ్యులు కార్యదక్షతతో పనిచేస్తున్నారు. తప్పకుండా అందరం కలిసికట్టుగా పనిచేసి రాష్ట్రాభివృద్ధికి దోహదపడతమ్ మని, కొద్దీ రోజుల క్రితమే ముఖ్యమంత్రి చేతుల మీదగా గో పూజ కార్యక్రమం ఇదే వేదిక పై జరగటం మీ అందరికి విదితమే. మొదటి రోజు 47 జతల ఎడ్లు పోటీలకు రావటం ఒక రికార్డ్. రైతులలో నూతనోత్సాహం నింపడానికి ఇటువంటి కార్యక్రమాలు చాలా తోడ్పాటు అందిస్తమని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ సిపి నాయకులు, రైతులు పాల్గొన్నారు.






# పంచాయితీ.. ఇగో బ్యాటిల్...

**విజయవాడ, జనవరి 27, (ప్రజాపాలన) :** ఎన్నికలు అంటే వైసీపీకి భయం అంటూ ఇంతకాలం తాపీగా ప్రచారం చేస్తూ నెట్టుకొచ్చిన టీడీపీకి అసలైన పంచాయతీ ముంగిట్లోనే ఉంది. ఎన్నికలు ఎపుడు జరిగినా టీడీపీ ఘన విజయం ఖాయమని జబ్బలు చరచిన చంద్రబాబు ఆ దిశగా పార్టీని ముందుకు నడిపించవలసిన ఇపుడు అవసరం ఉంది. నిజానికి స్థానిక ఎన్నికల విషయంలో టీడీపీకి ఏ విధమైన హోప్స్ అయితే ఇప్పటిదాకా లేవు. నిమ్మగడ్డ రమేష్ కుమార్‌కి జగన్‌కి పడదు అన్న ఒకే ఒక్క కారణంతో పాజిటివ్ గా ఆలోచిస్తున్నారు తప్ప మరేమీ కాదు. ఏ పార్టీ పవర్ లో ఉంటే ఆ పార్టీకే లోకల్ బాడీ ఎన్నికల్లో దూసుకుపోయే అవకాశం ఉంటుంది అన్నది నిజం. ఎమ్మెల్యేలు, ఎంపీలే గోడ దాటేస్తున్న వేళ విపక్షం నుంచి స్థానిక ఎన్నికల్లో గెలిచిన వారు, ప్రతినిధులు ఒక వేళ ఉన్నా వారు ఆ పార్టీకే కట్టుబడి ఉంటారని నమ్మకం కూడా లేదు. ఇక పై స్థాయిలో ఎన్నికల సంఘం ఉన్నా ఎన్నికలను నడిపించాల్సింది అంతా అధికారంలో ఉన్న ప్రభుత్వం దాని యంత్రాంగమే. వీటికి తోడు వైసీపీకి కచ్చితంగా మరో మూడేళ్ళు పైగా అధికారం ఉందని జనాలకూ తెలుసు. అందువల్ల పై స్థాయిలో ప్రభుత్వం ఏది ఉంటే దానికే ఓటు వేసి తమ ఊరుని, ప్రాంతాన్ని కాస్తా అభివృద్ధి చేసుకోవాలనుకోవడం కూడా కద్దు. ఈ నేపథ్యం నుంచి చూసినపుడు అన్ని విధాలుగా వైసీపీకే ఎడ్జ్ ఉండే ఎన్నికలు ఇవి. ఇప్పటిదాకా జరిగిన పంచాయతీ అంతా ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి మధ్య ఇగో బ్యాటిల్ గానే చూడాలి. అంతకు మించి దీనికి ఏమీ ప్రాధాన్యత లేదు. ఇక స్థానిక ఎన్నికలలో జనంలోనే ఎవరైనా చూసుకోవాలి, తేల్చుకోవాలి. అందువల్ల అసలైన బలం ఎవరికి ఉంటే అది అక్కడ రుజువు అవుతుంది. అయితే ఈ ఇరవై నెలల్లో ఏమైనా మార్పు వచ్చిందా అన్నదే చూడాలి. ఏ మార్పు వచ్చినా దారుణమైన ఫలితాలు అయితే స్థానిక ఎన్నికల్లో రావు. అధికార పార్టీకి ముచ్చేమటలు పట్టించేలా, టీడీపీకి పెద్ద ముచ్చట తీర్చేలా రిజల్ట్ మాత్రం ఉండదు అన్నది ఒక కచ్చితమైన విశ్లేషణ. దాంతో టీడీపీ యుద్ధానికి గట్టిగానే రెడీ కావాల్సిందే. 2019 నాటి ఘోర పరాభవాన్ని కాస్తా అయినా మరచిపోయేలా ఫలితాలు తెచ్చుకోవాల్సిందే. ఇపుడు వైసీపీ దెబ్బ తిన్న పులిలా ఉంది. గత ఏడాది అయితే మామూలుగా పోరు సాగేది. ఇపుడు ఇంత రచ్చ జరిగాక ఏ ఒక్క అవకాశాన్ని కూడా వైసీపీ అసలు వదలదు. పైగా పవర్ లో ఉన్న పార్టీ, ఇక జగన్ దూకుడు, వైసీపీ జోరు చూసిన వారు కచ్చితంగా టీడీపీని కార్నర్ చేస్తారనే అంటారు. టీడీపీకి మళ్ళీ లేవకుండా చావు దెబ్బ కొట్టేలా వైసీపీ స్థానిక పోరులో వ్యూహాలు రచిస్తుందని కూడా చెప్పాలి. మొత్తానికి చూస్తే కనుక ఈ ఎన్నికలు నిజమైన అగ్ని పరీక్ష టీడీపీకే అని చెప్పాలి. దిగాలుగా ఉన్న క్యాడర్ ని సమరానికి తరలించి టీడీపీకి మెరుగైన ఫలితాలు సాధించకపోతే చంద్రబాబుకే కాదు ఆయన పార్టీకి ఇబ్బందే మరి. అందుకే ఇజ్జత్ మే సవాల్ గా ఈ ఎన్నికలను చెప్పాలి.

# పవన్ కొందరివాడుగా మారిపోతారా!



**ఏలూరు, జనవరి 27, (ప్రజాపాలన) :** కళాకారులకు కులం ఉండదు అంటారు. వారి కళను అందరూ ఆదరించాలి. వెండి తెర వేలుపుల కులాలు ఏంటి అన్నవి ఈ మధ్యన ఎక్కువగా చర్చకు వస్తున్నాయి కానీ గతంలో అయితే ఎవరికీ అసలు తెలిసేది కాదు. ఎన్టీయార్ తెలుగుదేశం పార్టీ పెట్టి రాజకీయాల్లోకి వచ్చినా కూడా ఆయన కులం గురించి పెద్దగా జనాలకు తెలియదు. ఇక ఆయన్ని దైవాంశ సంభూతుడిగా జనం కొలిచి పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రిని చేశారు. ఆ తరువాత అంతటి సినీ గ్లామర్ తో పాటు గట్టి ఇమేజ్ ఉన్న చిరంజీవి పార్టీ పెడితే జనం పెద్దగా ఆసక్తి చూపించలేదు. దానికి కారణం ఆయన పార్టీకి కులపరమైన ప్రచారం ఎక్కువగా తీసుకురావడమే. ఇక తాను అందరి వాడిని అని 2014 ఎన్నికలకు ముందు జనసేన పార్టీని స్థాపించిన పవన్ కల్యాణ్ 2019 నాటికి మాత్రం చాలా రకాలుగా జనంలో నానారు. ఆయన చివరికి పోటీ చేసిన రెండు సీట్లూ కూడా కాపులు ప్రాబల్యం ఉన్నవి కావడంతో కోరి మరీ ఆ కులం రొచ్చులోకి దిగారా అన్న విమర్శలు అయితే వచ్చాయి. కానీ వ్రతమే చెడి ఫలితం మాత్రం తేడా కొట్టింది. ఇలా ప్రజారాజ్యం, జనసేనలకు రెండు చేదు అనుభవాలు కళ్ల ముందే అలా ఉన్నాయి. కానీ ఇపుడు మళ్లీ పవన్ కల్యాణ్ కోరి మరీ అదే తప్పు చేస్తున్నారా అన్న చర్చ అయితే సాగుతోంది. ఏ రాజకీయ నాయకుడు అయినా గెలవాలి అంటే అన్ని వర్గాల నుంచి ఆదరణ సంపాదించుకోవాలి. ఎన్టీయార్ కి చంద్రబాబుకు వెనక ఉన్న సామాజిక వర్గం ఓట్ల శాతం చాలా తక్కువ. అలాగే జగన్, వైఎస్సార్ లకూ సామాజిక వర్గం ఓట్లు తక్కువే. కానీ వీరంతా కులాల గోడలను చీల్చుకుని బయటకు వచ్చారు. తమ రాజకీయాల ద్వారా అందరివారు అని అనిపించుకున్నారు. పవన్ కల్యాణ్ జనసేన పేరిట పార్టీ పెట్టినపుడు మంచి సిద్ధాంతాలే వల్లించారు. అయితే ఆయన పొత్తుల ఎత్తుల వల్లనే అసలు ఫిలాసఫీ వెనక్కిపోతోంది అంటున్నారు. బీజేపీతో పొత్తు ద్వారా హిందుత్వ అజెండాను పవన్ భుజానికెత్తుకున్నారని విమర్శలు ఒకవైపు ఉంటూండగానే ఇపుడు బీజేపీ చేస్తున్న కుల రాజకీయం కూడా మిత్రుడిగా పవన్ కి చుట్టుకునేలా ఉందని అంటున్నారు. ఏపీ రాజకీయాలు చూసిన వారికి కుల ప్రభావం ఎంత ఉన్నా కూడా దాన్ని దాటి ఆలోచించేవారి వల్లనే ఘనమైన విజయాలు దక్కాయని చరిత్ర నిరూపించిన సత్యం. ఏపీలో మత రాజకీయాలకు అసలు తావు లేవు. అలాగే ఒక కులానికి చెందిన నాయకులకు గుత్త మొత్తంగా ఓట్లు వేసి గెలిపించిన చరిత్ర కూడా లేదు. బీజేపీ ఓ వైపు మతాన్ని దువ్వుతూన మరో వైపు కాపులకు గేలం వేస్తోంది. ఈ రెండు విభిన్న మార్గాల ద్వారా పయనం చేయడం ద్వారా బీజేపీ ఎంతవరకూ రాజకీయ లక్ష్యాన్ని చేరుతుందో తెలియదు కానీ పవన్ కళ్యాణ్ అందరి వాడు ఇమేజ్ ని మాత్రం ఈ పొత్తు తో డ్యామేజ్ చేస్తోంది అంటున్నారు. ఇప్పటికైనా పవన్ కల్యాణ్ బీజేపీ ఆడుతున్న ఈ సంకుచిత రాజకీయ క్రీడ నుంచి బయటకు వచ్చి అందరివాడుగా జనంలోకి వస్తేనే జనసేనకు మంచి భవిష్యత్తు ఉంటుందని అంటున్నారు. మరి పవన్ రాగలడా.

# తమిళనాట..ఉదయనిధి మాట



**చెన్నై, జనవరి 27, (ప్రజాపాలన) :** సాధారణంగా రాజకీయ పార్టీల అధినేతలు వారసులకు తాము ఉండగానే బాధ్యతలను కట్టబెట్టాలని చూస్తారు. కానీ తమిళనాడులో స్టాలిన్ విషయంలో అది జరగలేదు. కరుణానిధి నేతృత్వంలో అనేక సార్లు పార్టీ అధికారంలోకి వచ్చినా స్టాలిన్ మాత్రం ముఖ్యమంత్రి కాలేకపోయారు. కరుణానిధి చివర వరకూ ముఖ్యమంత్రి కుర్చీ మీద మమకారాన్ని వదులుకోలేకపోవడమే. కరుణానిధి జీవించి ఉండగా ఆయన కంటే స్టాలిన్ ను కలిసేందుకే ఎక్కవ మంది పోటీ పడేవారు. అప్పుడు స్టాలిన్ కు సన్నిహితంగా ఉన్నవారే నేడు పార్టీలో కీలకంగా మారారు. కరుణానిధి సయమంలో చక్రం తిప్పిన వారు ఇప్పుడు దాదాపు పక్కన ఉన్నారు. ఇప్పుడు స్టాలిన్ కు కూడా ఒక రకంగా ఇదే సమస్య ఎదురయింది. తన కుమారుడు ఉదయనిధి పెత్తనం పార్టీలో ఎక్కువవుతుంది. స్టాలిన్ ను కలిసే కంటే ఉదయనిధిని కలిస్తే పనిఅయిపోతుందన్న భావన పార్టీలో వ్యక్తమవుతోంది. ఉదయనిధి సినీ హీరో కూడా కావడంతో ఆయన పార్టీకి ప్లస్ గానే చెప్పుకోవాలి. అందుకే ఉదయనిధిని స్టాలిన్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడిగా చేశారు. అయితే ఎన్నికలు సమీపిస్తుండటంతో అనేక మంది నేతలు ఉదయనిధి దగ్గరకు క్యూ కడుతున్నారు. పార్టీలో సీనియర్లను పట్టించుకోకుండా ఉదయనిధి తనకు నమ్మకమైన వారిని చేరదీస్తున్నారు. వారికే టిక్కెట్లు అని చెబుతుండటంతో సీనియర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని స్టాలిన్ దృష్టికి తీసుకెళ్లేందుకు కొందరు సీనియర్ నేతలు ప్రయత్నించినట్లు తెలిసింది. కానీ ప్రశాంత్ కిషోర్ టీం సర్వే ఆధారంగానే టిక్కెట్ల కేటాయింపు ఉంటుందని స్టాలిన్ స్పష్టం చేసినట్లు సమాచారం. గతంలోనూ సీనియర్ నేతలకు, ఉదయనిధికి మధ్య అభిప్రాయ బేధాలు తలెత్తాయి. గతంలో జరిగిన నాంగునేరి, విక్రంవాడి ఉప ఎన్నికల్లో డీఎంకే ఓటమికి ఉదయనిధి కారణమని సీనియర్లు, సీనియర్లే కారణమని ఉదయనిధి పరస్పరం ఆరోపించుకున్న సంగతి తెలిసిందే. అప్పటి నుంచే ఉదయనిధి సీనియర్ నేతలంటేనే మండిపడుతున్నారు. ఎక్కువమందికి టిక్కెట్లు ఇప్పించుకుని తన టీం ఉండేలా చూసుకోవాలని ఉదయనిధి ప్రయత్నిస్తున్నారని డీఎంకేలో చర్చ జరుగుతుంది. ఉదయనిధికి చెక్ పెట్టాల్సింది స్టాలిన్ మాత్రమే కావడంతో ఆయనవైపే అందరూ చూస్తున్నారు.

# ఏకగ్రీవాలకు బంపర్ ఆఫర్

**విజయవాడ, జనవరి 27(ప్రజాపాలన) :** గ్రామ పంచాయతీలకు జగన్ సర్కారు బంపరాఫర్ ప్రకటించింది. త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవాలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం భారీగా ప్రోత్సాహకాలు ప్రకటించింది. ఈ మేరకు మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గ్రామాల్లో సహృద్భావ వాతావరణం ఏర్పాటు చేసేందుకే ఈ ప్రోత్సాహకాలు ప్రకటిస్తున్నట్లు ఈ సందర్భంగా ప్రభుత్వం పేర్కొంది. జనాభాను బట్టి గరిష్టంగా రూ. 20 లక్షల వరకు ప్రభుత్వం ప్రోత్సాహకాలు ప్రకటించింది. గత ఏడాదే ఏకగ్రీవాలు అయిన పంచాయతీలకు ప్రభుత్వం నజరానా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే ఈ సారి 2 వేల లోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ. 5 లక్షల ప్రోత్సాహకం అందిస్తామని వెల్లడించింది. 2 వేల నుంచి 5 వేల లోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ. 10 లక్షలు, 5 వేల నుంచి 10 వేల లోపు జనాభా ఉన్న పంచాయతీలకు రూ. 15 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపింది. ఇక, 10 వేలకు పైగా జనాభా ఉన్న పంచాయతీలకు రూ. 20 లక్షల ప్రోత్సాహకం అందించనున్నట్లు పేర్కొంది. ప్రస్తుత పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఈ ప్రోత్సాహకాలకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్య నాథ్ దాస్ అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీ చేశారు. గ్రామాల్లో ఎలాంటి ఎన్నిక జరగకుండా ప్రజలంతా ఒక్క మాటపై నిలబడి సర్పంచ్, వార్డు సభ్యులను ఎన్నుకోవడాన్నే ఏకగ్రీవం అంటారు. అంటే, ఊరి ప్రజలంతా చర్చించుకుని.. చివరికి ఒకే అభిప్రాయానికి వచ్చి తమ గ్రామ నాయత్వాన్ని ఎన్నుకోవడం. దీని వల్ల ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వానికి అయ్యే ఖర్చులు, ప్రచారానికి చేసే ఖర్చులు లేకుండా పోతాయి. ముఖ్యంగా గ్రామాల్లో ఎన్నికల సందర్భంగా గొడవలు చెలరేగే అవకాశం ఉంటుంది కాబట్టి.. జగన్ ప్రభుత్వం వీటిని నిలువరించేందుకు ఏకగ్రీవాలకు నగదు ప్రోత్సాహకాలను ప్రకటించింది.

# శివరామ్‌కు లైన్ క్లియర్



**గుంటూరు, జనవరి 27, (ప్రజాపాలన) :** తెలుగు రాజకీయాల్లో మూడున్నర దశాబ్దాలుగా.. ఇంకా చెప్పాలంటే గుంటూరు జిల్లా రాజకీయాల్లో ఎప్పటికీ దివంగత మాజీ మంత్రి, సమైక్యాంధ్ర తొలి స్పీకర్ కోడెల శివప్రసాదరావుది తిరుగులేని ప్రస్థానం. కోడెల లేకపోయినా జిల్లా రాజకీయాల్లో ఆయన స్టైల్ ప్రత్యేకమే. సాధారణ డాక్టర్ నుంచి ఆరుసార్లు ఎమ్మెల్యేగా? మంత్రిగా, స్పీకర్‌గా ఎన్నో పదవులు అధిరోహించిన కోడెల జీవితం ముగింపు మాత్రం చాలా బాధాకరం. 2004 వరకు నరసారావుపేటలో తిరుగులేని రాజకీయం చేసిన ఆయన ఆ తర్వాత రాజకీయ రేసులో వెనకపడిపోయారు. 2014లో ఆయన సత్తెనపల్లి నుంచి పోటీ చేసి స్వల్ప తేడాతో బయట పడ్డారు. స్పీకర్‌గా ఉన్నా నియోజకవర్గంలో ఆయన కుమారుడు కోడెల శివరాం, కుమార్తెపై తీవ్ర అవినీతి ఆరోపణలు రావడం ఆయన రాజకీయ కెరీర్‌ను చరమాంకంలో ఎన్నో ఇబ్బందులకు గురి చేసింది. చివరకు గత ఎన్నికల్లో కోడెల అంబటి రాంబాబు చేతిలో ఓడిపోవడంతో పాటు? చివరకు ఆయన కుటుంబాన్ని వైసీపీ ప్రభుత్వం టార్గెట్ చేసిందన్న అవమాన భారంతో ఆయన ఆత్మహత్య చేసుకున్నారు. కోడెల లాంటి రాజకీయ నేతకు చివర్లో ఇలాంటి పరిస్థితి రావడం చాలా బాధాకరం. కోడెల మనోవేదనకు గురవ్వడం వెనక ఆయన కుమారుడు కోడెల శివరాం, కూతురు చర్యలే ప్రధాన కారణమన్న విమర్శలే ఎక్కువుగా వచ్చాయి. ఇక కోడెల మరణాంతరం ఇంత వ్యతిరేకత వచ్చిన నేపథ్యంలో ఆయన వారసుడు కోడెల శివరాం రాజకీయం ఉంటుందా ? ముగుస్తుందా ? అన్న సందేహాలు వచ్చాయి. చంద్రబాబు కూడా కోడెల ఫ్యామిలీని పూర్తిగా పక్కన పెట్టేస్తారనే టీడీపీ వర్గాలు కూడా అనుకున్నాయి. అయితే సత్తెనపల్లిలో తాజా పరిణామాలు చూస్తే చంద్రబాబు కూడా పూర్తిగా కోడెల శివరాంని పక్కన పెట్టే ఉద్దేశంలో ఉన్నట్టు కనిపించలేదు. పై నుంచి ఏమైనా ఆదేశాలు వచ్చాయా ? లేదా కోడెల వారసుడు శివరాం సొంతంగానే యాక్టివ్ అవుతున్నాడో ? కాని సత్తెనపల్లిలో ప్రస్తుతం ఏ కార్యక్రమం జరిగినా కోడెల శివరాం చురుగ్గా ఉంటున్నారు. కార్యకర్తలకు కష్టం వస్తే ఆదుకోవడంతో పాటు పరామర్శలకు, పంట నష్టపోయిన రైతుల వద్దకు పార్టీలతో సంబంధం లేకుండా పరామర్శిస్తున్నారు. తన అనుచరగణాన్ని కాపాడుకోవడంతో పాటు యువతకు కూడా చేరువ అయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. ఇక చంద్రబాబు కూడా కోడెల ఫ్యామిలీని వదిలినట్టు లేరన్న సందేహాలు ఉన్నాయి. అందుకే జిల్లాలో ఖాళీ అయిన మాచర్ల, బాపట్ల, గుంటూరు పశ్చిమ, ప్రత్తిపాడు నియోజకవర్గాల కన్వీనర్లను భర్తీ చేసిన చంద్రబాబు సత్తెనపల్లిని మాత్రం తేల్చలేదు. ఇదే సీటు కోసం అటు రాయపాటి వారసుడు రంగారావుతో పాటు మరో యువనేత మల్లి కూడా రేసులో ఉన్నారు. ఇక కోడెల లేకపోయినా జిల్లాలో అనుచరగణం ఎక్కువే. ఈ పరిణామాల క్రమంలో కోడెల వారసత్వాన్ని కంటిన్యూ చేస్తూ బాబు కోడెల శివరాంకు లైఫ్ ఇస్తారా ? లేదా ? అన్నదే చూడాలి.

# ఎవరో ఒకరు మెట్టు దిగితే మంచిది



**న్యూఢిల్లీ, జనవరి 27 (ప్రజాపాలన) :** మూడు నూతన సాగు చట్టాలకు వ్యతిరేకంగా కర్షకులు చేస్తున్న ధర్నా నెలన్నర రోజులైనా ఒక కొలిక్కి రాకపోవడం ఆందోళన కలిగిస్తోంది. పంజాబ్, హర్యానా తదితర రాష్ట్రాల నుంచి వేలాదిగా తరలివస్తున్న రైతులు దేశ రాజధాని దిల్లీ సరిహద్దుల్లో ఎండ, వానా, చలిని లెక్కచేయకుండా ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్నారు. చట్టలాను రద్దు చేసేవరకు, కనీస మద్దతు ధరకు లిఖిత పూర్వకమైన హామీ ఇచ్చేవరకు తమ ఆందోళనను విరమించేది లేదని రైతు నేతలు తేల్చి చెబుతున్నారు. ఈ రెండు డిమాండ్ల విషయంలో ఎలాంటి రాజీలేదని స్పష్టం చేస్తున్నారు. ఇప్పటివరకు 11 సార్లు జరిగిన చర్చలు విఫలమయ్యాయి. మళ్లీ చర్చలు జరపాలని, సుప్రీం కోర్టు ప్రమేయం లేకుండా సమస్యను పరిష్కరించుకోవాలని అటు ప్రభుత్వం ఇటు రైతులు అంగీకారానికి రావడం ఆశావాహ పరిణామం. జై జవాన్, జై కిసాన్ అని 60ల్లో నాటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి పిలుపునిచ్చారు. అన్నం పెట్టే అన్నదాత అంటే అందరికీ గౌరవమే. వారి సమస్యల పట్ల ప్రతి ఒక్కరికీ సానుభూతి ఉంది. ఈ విషయంలో ప్రభుత్వం ఎంతోకొంత దిగిరావాలని అందరూ కోరుకుంటున్నారు. ఆఖరికి సర్వోన్నత న్యాయస్థానం సైతం సానుకూలంగా స్పందించింది. నలుగురు సభ్యులతో కమిటీని నియమించింది. వీరిలో ఒక సభ్యుడు భూపేందర్ సింగ్ మాన్ కమిటీ నుంచి తప్పుకున్నారు. అశోక్ గులాటీ, అనిల్ ఘన్వాత్, ప్రమోద్ కుమార్ జోషీ మిగిలిన సభ్యులు. రెండునెలల్లో సమస్య పరిష్కారానికి బాటలు వేయాలని ప్రధాన న్యాయమూర్తి ఎస్ఏ బోబ్డే సారథ్యంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం ఆదేశించింది. అంతేకాక సాగు చట్టాలపై స్టే విధించింది. ఆందోళన చేస్తున్న రైతుల్లో ఎక్కువమంది పంజాబ్ కు చెందిన వారని, వారిలో సిక్కులే ఎక్కువ మందన్న వాదన వినపడతోంది. దీనిని కాదనడం కూడా కష్టమే. దేశంలోని ఇతర ప్రాంతాల రైతులు ఉద్యమం పట్ల పెద్దగా స్పందించడం లేదు. దక్షిణాదిని పక్కనపెడితే ఉత్తరాదికి చెందిన రాజస్థాన్, యూపీ, మధ్యప్రదేశ్, తదితర రాష్ట్రాల రైతులు ఉద్యమంలో పెద్దయెత్తున పాల్గొన్న దాఖలాలు లేవు. పంజాబ్, హర్యానాల్లో వరి, గోధుమ ఎక్కువగా పండిస్తారు. ప్రభుత్వం ప్రకటించిన 23 మద్దతు ధరల పంటల జాబితాలో ఈ రెండు పంటలున్నాయి. కనీస మద్దతు ధరకు హామీ లేకపోవడం వల్ల వరి, గోధుమ రైతులు ఎక్కువగా నష్టపోతారు. పంజాబ్ లో చాలా మంది రైతులు సంపన్నులు. రాజకీయాలను ప్రభావితం చేసే శక్తి అక్కడి రైతులకు ఉంది. అకాలీదళ్ కు సంపన్న జాట్ సిక్కు రైతుల మద్దతు ఉంది. సాగు చట్టాలకు వ్యతిరేకంగా అకాలీదళ్ కేంద్ర మంత్రివర్గం నుంచి వైదొలగింది. భాజపాతో పొత్తునూ వదలుకుంది. కాంగ్రెస్ ముఖ్యమంత్రి కెప్టెన్ అమరీందర్ సింగ్ కూడా పరోక్షంగా రాజకీయ కారణాలతో ఉద్యమానికి మద్దతు పలుకుతున్నారు. అన్నింటికీ మించి విదేశాల్లో ఉన్న సిక్కులు అక్కడి ప్రభుత్వాల ద్వారా భారత్ పై ఒత్తిడి తెస్తున్నారు. కెనడా లో పెద్దసంఖ్యలో స్థిరపడిన సిక్కులు అక్కడి ప్రధాని జస్టిన్ ట్రూడో ద్వారా భారత్ పై ఒత్తిడి తెచ్చారు. ఆయన కూడా అనాలోచితంగా మాట్లాడారు. కెనడాలో లో 17 మంది సిక్కు ఎంపీలున్నారు. నలుగురు సిక్క మంత్రులున్నారు. భారత్ లో కూడా ఇంతమంది సిక్కు ఎంపీలు, మంత్రులు లేరు. బ్రిటన్, ఆస్రేలియాల్లోని సిక్కులు కూడా అక్కడి రాయబార కార్యాలయాల ద్వారా ఒత్తిడి తెస్తున్నారు. రెండువైపులా కొంతమందికి ఉద్యమానికి ఖలిస్థాన్ రంగు పులుముతున్నారు. సుప్రీంకోర్టు నియమించిన కమిటీతో చర్చించబోమని కొంత మంది రైతునేతలు ప్రకటిస్తున్నారు. ఈ పరిణామాలు ఎంత మాత్రం వాంఛనీయం కావు. ఇవి సమస్యను పక్కదోవ పట్టిస్తాయి. యావత్ జాతి అన్నదాతలకు అండగా ఉంది. వారి సమస్యలు పరిష్కారం కావాలని మనసావాచా కర్మణా కోరుకుంటోంది. ఇది నిజం కావాలంటే ఇరు పక్షాలూ చెరో మెట్టుదిగాలి. ఢిల్లీలో జరిగిన సంఘటనలు దురదృష్టకరం. దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రైతులు ఎర్రకోటపై జెండా ఎగురవేశారు. ఢిల్లీపై దండెత్తారు. ఒకరు మరణించారు. ప్రభుత్వ నిబందనలను పక్కన పెట్టి, ఢిల్లీ నగరంలోకి చొచ్చుకురావడంతోనే ఈ పరిస్థితి ఏర్పడింది. అధికార పక్షం రైతు ఉద్యమంపై చేస్తున్న విమర్శలకు రైతులు ఈ ఘటనలతో తావిచ్చినట్లయింది. ఇప్పటికైనా సంయమనంతో వ్యవహరించి తమ డిమాండ్లను పరిష్కరించుకుంటేనే మంచిది.

# ఆధిపత్యం, అధికారం కోసం బహుముఖం పోరు

**విజయవాడ, జనవరి 27, (ప్రజాపాలన) :** మతపరంగా రాష్ట్రంలో వివాదం సృష్టించాలని ప్రధాన ప్రత్యర్థులు బావిస్తే , కులపరంగా ఎన్నికల కమిషన్‌ను అడ్డుపెట్టుకుని ప్రకంపనలు సృష్టించాలని ప్రభుత్వం యోచిస్తోంది. నిజానికి నిమ్మగడ్డ రమేష్ కుమార్ మరో రెండు నెలలలో పదవీ విరమణ చేసే వ్యక్తి. ఆయనతో గొడవతో ప్రభుత్వానికి కలిసొచ్చేదేం లేదు. కానీ ఆయన సాకుగా టీడీపీ, బీజేపీలతో ప్రత్యక్షంగా, తెలుగుదేశం పార్టీకి ఆర్థికంగా వెన్నుదన్నుగా ఉన్న వర్గంతో పరోక్షంగా పోరాటం చేస్తోంది వైసీపీ ప్రభుత్వం. ముఖ్యమంత్రి స్థాయిలోనే రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పై కుల ముద్ర వేసేశారు. దానిని కొనసాగించి, నిరంతరం చర్చలో ఉం డేలా చూడటమే ఇప్పుడు ప్రభుత్వ ఉద్దేశం. ఇందులో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ పదవీ విరమణ అనంతరం కూడా రాజకీయ ప్రయోజనం పొందాలనే ఎత్తుగడ కనిపిస్తోంది. అంతే కాకుండా చంద్రబాబు సామాజిక వర్గాన్ని ఒంటరిని చూసి మిగిలిన వర్గాలను అక్కున చేర్చుకోవాలనే వ్యూహమూ తొంగిచూస్తోంది. వీటన్నిటితోపాటు ఇటీవల చర్చకు వస్తున్న మతపరమైన అంశాలను ప్రజల దృష్టిలోంచి చెరిపేయాలనేది మరో కోణం.పోరు నష్టం. పొందు లాభం అన్న సూత్రం సాధారణ ప్రజలకు వర్తిస్తుందేమో కానీ రాజకీయాలకు కాదు. నిరంతరం సంఘర్షణకే ఇక్కడ పెద్ద పీట. విధానాలు, సైద్ధాంతిక పరంగానూ, ఆధిపత్యం, అధికారం కోసమూ బహుముఖంగా పోరు సాగుతూ ఉంటుంది. ఆంధ్రప్రదేశ్ లో జగన్ మోహన్ రెడ్డి, నిమ్మగడ్డ రమేష్ కుమార్ ల పంచాయతీ వినోదాన్ని పంచుతోంది.

పార్టీలకు ఇది పెద్ద ముడిసరుకు. రాష్ట్రంలో నమ స్యలన్నీ అటకెక్కేశాయి. దేవాలయా లపై దాడులు, పంచాయతీ ఎన్ని కలు పెద్దవై కూర్చున్నాయి. ప్ర భుత్వం వ్యూహాత్మకంగానే వివాదా న్ని పెంచి పోషిస్తోందనేది విశ్లేష కుల అంచనా. బీజేపీ, తెలుగుదేశం ఇటీవలి కాలంలో హిందూ మత భావనను అజెండాగా చేసన్తూ గందరగోళం సృష్టిస్తున్నాయి. దాని నుంచి ప్రజల దృష్టిని మరల్చాలంటే ఎన్నికల గోల చుట్టూ రాజకీయ పార్టీలు విభేదించుకునే అజెండాను ప్రభుత్వం సెట్ చేసింది. అనుకున్నట్లుగానే ఈ వ్యూహం ఫలిస్తున్నట్లు గానే కనిపిస్తోంది. టీడీపీ, బీజేపీ, జనసేన, కాంగ్రెస్, వామపక్షాలు ముక్తకంఠంతో ఎన్నికల నినాదాన్ని ఎత్తుకున్నాయి. జగన్ మోహన్ రెడ్డిని ఆడిపోసుకునే పనిలో పడ్డాయి. నిజానికి వారం, పదిరోజుల క్రితం వరకూ ఒకటే హడావిడి. రాష్ట్రంలో దేవాలయాలపై దాడుల అంశమే ప్రధాన వార్తగా పార్టీలు రోడ్డెక్కాయి. ఎస్సీఈసీకి , ప్రభుత్వానికి మధ్య ఎన్నికల ప్రతిష్టంభనతో దేవాలయాల అంశం అప్రాధాన్యమై పోయింది.

వెంటనే ఎన్నికలు జరిగినా , జరగకపోయి నా ప్రతి పక్షాలకు వచ్చే పెద్ద లాభ మేమీ లేదు. అధికారపార్టీకి వచ్చే పెను నష్టమూ లేదు. పంచాయతీలు పార్టీ రహితమనే ముద్ర ఎలానూ ఉంటుంది. నెగ్గినవారిని అధికార పార్టీ తమ ఖాతాలోనే చూపించుకుంటుంది. 30 శాతం వరకూ ప్రతిపక్షాల వాళ్లు నెగ్గినా వాళ్లంతా అధికారపార్టీతో అంటకాగడమూ ఖాయమే. మరి దానికోసం ఇంత తతంగం ఎందుకు? పంతాలు, పట్టుదలలు ఏమిటనే ప్రశ్న తలెత్తుతుంది. ప్రతిపక్షాలకు , యంత్రాంగానికి నిర్దిష్టమైన హెచ్చరికను సంకేతాత్మకంగా చూపించాలనుకుంటున్నారు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి. అందుకే ప్రభుత్వం హైకోర్టుకు హామీ ఇచ్చికూడా సుప్రీంను ఆశ్రయించింది. ఈ ప్రతిష్టంభనను సాధ్యమైనంతవరకూ కొనసాగిస్తుంది. అయితే రాజ్యాంగ సంక్షోభం వంటి పరిస్థితిని కొనితెచ్చుకొనే ప్రసక్తి లేదని వైసీపీ సీనియర్ నాయకులు చెబుతున్నారు. ప్రభుత్వం రక్షిత విధానంలోనే తనకున్న అన్ని అవకాశాలను వినియోగించుకుంటుందంటున్నారు. ఈ లోపు కులపరంగా భారీ చర్చ జరిగేలా జాగ్రత్త పడుతున్నారు. మతానికి కులం విరుగుడుగా మారుతుందని నమ్ముతున్నారు. ప్రజల దృష్టి కోణంలో సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి మాత్రమే కావాలి. వివాదాలు వారికి పెద్దగా పట్టవు. అవి రాజకీయనాయకులకు, పార్టీలకు పరిమితమైన అంశాలు. అందువల్ల జగన్ వర్సస్ నిమ్మగడ్డ రమేష్ కుమార్ విషయంలో మీడియా కనబరిచిన ఆసక్తిని ప్రజలకు పట్టడం లేదు. ప్రభుత్వ పెద్దలకు ఈవిషయం బాగా తెలుసు.

అందుకే రాద్ధాంతాన్ని సాధ్యమైనంతగా సాగదీస్తున్నారు. రాష్ట్ర హైకోర్టు డివిజన్ బెంచ్ తీర్పు ఇచ్చిన తర్వాత ఎన్నికలు జరపాలనేది ప్రభుత్వ పెద్దలకు తెలియని విషయం కాదు. సంపాదకుడిగా పనిచేసిన సజ్జల రామకృష్ణారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన అజయ్ కల్లం వంటివారు సలహా మండలిలో ఉన్నారు. పైపెచ్చు ముఖ్యమంత్రి కార్యాలయంలో ముఖ్యకార్యదర్శిగా పనిచేస్తున్న ప్రవీణ్ ప్రకాశ్ గతంలో రెండుసార్లు ఎన్నికల కమిషన్ దెబ్బలు చవి చూశారు. బదిలీ అయ్యారు. అందువల్ల జగన్ మోహన్ రెడ్డికి చెప్పడానికి వీరెవరూ ఇష్టపడటం లేదు. ఆయన వ్యూహాన్ని మాత్రమే ఫాలో అవుతున్నారు. ప్రభుత్వపరంగా ఎన్నికల విధులు దాదాపు ప్రతిష్టంభనలో పడటంలో వీరందరూ పాత్రధారులే. ప్రభుత్వంతో గొడవ పెట్టుకుని నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఏమీ సాధించలేరు అని ప్రభుత్వంలోని ఒక వర్గం అభిప్రాయపడుతోంది. తనకెలాగూ పదవీ కాలం పూర్తవుతోంది కాబట్టి ఆయనకు నష్టమేం లేదని మరోవర్గం వాదిస్తోంది. రాజ్యాంగ ఉల్లంఘన జరిగితే ప్రభుత్వమే కష్టనష్టాలను చవిచూడాల్సి ఉంటుందని కొందరు పదవీ విరమణ చేసిన సీనియర్ అధికారులు పేర్కొంటున్నారు. న్యాయస్థానాల తీర్పులు అమలు కాకపోతే ఎవరేని పౌరుడు సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించి ప్రభుత్వాన్ని నిలదీసే అవకాశం కూడా ఉంటుందంటున్నారు. ఏదేమైనా పట్టువిడుపులు లేని పంతంలో 'సుప్రీం' తీర్పు మాత్రమే మార్గం చూపాలి. ఈలోపు నిమ్మగడ్డ రమేష్ కుమార్ చుట్టూ అధికార, విపక్షాల రాజకీయం సాగుతూనే ఉంటుంది.

# లోకేష్ కోసం రోడ్ మ్యాప్

**గుంటూరు, జనవరి 27, (ప్రజాపాలన) :** లోకేష్ దూకుడు చంద్రబాబును సైతం మించిపోయిందని అంటున్నారు టీడీపీ సీనియర్ నాయకులు. ప్రస్తుతం లోకేష్ దూకుడు.. భవిష్యత్ రాజకీయ పరిణామాలు.. అనే అంశంపై చంద్రబాబు సూచనల మేరకు యనమల రామకృష్ణుడు.. సహా కాల్వ శ్రీనివాసులు.. దేవినేని ఉమామహేశ్వరరాలు.. రిపోర్టు తయారు చేస్తున్నారట. ఆశ్చర్యంగా అనిపించినా.. ఇది నిజమేనని అంటున్నారు. పొలిటికల్ డేటా బేస్‌లో లోకేష్ హీరోగా మెరిసేందుకు అవసరమైన సూచనలు సలహాలు వీరు ఇచ్చే అవకాశం ఉందని చెబుతున్నారు.వీరి అంచనా మేరకు లోకేష్ దూకుడు గత ఏడాదితో పోల్చుకుంటే.. బాగానే పెరిగింది. ముఖ్యంగా ప్రభుత్వాన్ని టార్గెట్ చేయంలో లోకేష్ ముందున్నారు. ఇంతకు ముందు.. టీడీపీ అనుకూల మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా లోకేష్ రాజకీయం చేసేవారని.. కానీ, ఇప్పుడు ఆయన స్వయంగా ప్రభుత్వం లోని తప్పులు వెదికి పట్టుకోవడంలోను.. కౌంటర్లు ఇవ్వడంలోనూ దూకుడుగా ఉన్నారు. ఆ మాటకు వస్తే ఎన్నికలకు ముందే లోకేష్ ఎమ్మెల్సీ అయిన మరుసటి రోజే మంత్రి అయినా ఏ మాత్రం పరిణితి సాధించలేదుచివరకు లోకేష్ ప్రసంగాల్లో కూడా తప్పుల తడకలే ఉండడంతో చంద్రబాబు లోకేష్‌కు తెలుగు నేర్పించడంతో పాటు ప్రసంగాలు చేసే విషయంలో తర్ఫీదు ఇచ్చేందుకు పెద్ది రామారావును గురువుగా నియమించారు. పెద్ది లాంటి సీనియర్ కూడా లోకేష్‌ను ఎంత సానపెట్టినా మార్చలేకపోయారు. ఇక గత ఎన్నికల్లో ఓటమి తర్వాత కూడా లోకేష్ కరోనా సాకుతో బయటకు రాలేదు. కరోనా తర్వాత హైదరాబాద్ నుంచి వచ్చాక లోకేష్ ఉరుకులు పరుగులు పెడుతూ ప్రజల్లోకి వెళుతున్నాడు. ఇది పార్టీ శ్రేణు ల్లోనే కాకుండా.. మేధావి వర్గాల్లోనూ చర్చనీయాంశంగా మారింది. మరోవైపు.. క్షేత్రస్థాయి పర్యటనలకు కూడా ప్రాధాన్యం ఇస్తున్నారు.ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా లోకేష్ గ్రాఫ్ పెరుగుతోందని నాయకులు అభిప్రాయానికి వచ్చారు. అయితే భవిష్యత్ పార్టీ అధినేతగా.. ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రొజెక్ట్ అవ్వాలంటే ఇది సరిపోదని.. మరింత పుంజుకోవాల్సిన అవసరం ఉందనేది వీరి సూచన. మరోవైపు.. చంద్రబాబు కన్నా. దూకుడుగా ట్విట్టర్‌లో కామెంట్లు చేస్తున్నారని.. దీనిని మరింత ఎక్కువగాకొనసాగించాల్సిన అవసరం ఉందని పార్టీ సీనియర్లు పెడుతున్నారు. పార్టీని నడిపించే నాయకుడిగా.. లోకేష్‌కు మరింత గుర్తింపు వచ్చిందని.. గతంలో లోకేష్‌ను తక్కువగా అంచనా వేసిన వారు కూడా ఇప్పుడు.. బాగుందనే చెబుతున్నారు. మొత్తానికి ఈపరిణామం.. లోకేష్ దూకుడును సీనియర్లు కూడా స్వాగతిస్తారు.

# ముద్రగడకు అండగా నిలుస్తారా



**కాకినాడ, జనవరి 27, (ప్రజాపాలన) :** ముద్రగడ పద్మనాభం మాజీ మంత్రిగా కంటే కాపు నాయకుడిగానే బాగా ఫేమస్ అయ్యారు. ఆయన ఒక బలమైన సామాజికవర్గం కోసం తన రాజకీయ జీవితాన్ని సైతం ఫణంగా పెట్టి ముందుకు సాగారు. ముద్రగడ పద్మనాభం కోరుకుంటే ఈ పాటికి ఏదో ఒక పార్టీలో కుదురుకుని ఉప ముఖ్యమంత్రి స్థాయిలో టాప్ లెవెల్ లో ఉండేవారు. కానీ మంచికో చెడ్డకో ఆయన ఒక నిర్ణయం తీసుకుని మూడు దశాబ్దాలుగా దాని మీదనే పోరాడుతున్నారు. ఒక విధంగా ముద్రగడ రాజకీయాలకు దూరమే అని చెప్పాలి.ఇక ముద్రగడ పద్మనాభంకు బీజేపీ ఓపెన్ ఆఫర్ ఇచ్చింది. ఆయన్ని పార్టీలో చేరమని కోరింది. ఏకంగా బీజేపీ ప్రెసిడెంట్ సోము వీర్రాజు ఆయన ఇంటికి వెళ్ళి మరీ కలిశారు. అయితే ముద్రగడ పద్మనాభం నుంచి ఆశాజనకమైన సమాధానం రాలేదు అంటున్నారు. తాను కాపుల రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నాయని ఆయన చెప్పారని అంటున్నారు. కాపులను బీసీలలో చేరిస్తే తన మద్దతు బీజేపీకి ఉంటుందని చెప్పినట్లుగా కూడా ప్రచారం సాగుతోంది. ఈ బహు కష్టమైన షరతుని ముద్రగడ పద్మనాభం పెట్టడంతో బీజేపీకి ఇబ్బందికరమే అంటున్నారు. కేంద్రం ముందు ఎన్నో ఇలాంటి డిమాండ్లు ఉన్నాయి. కాపులకు రిజర్వేషన్లు అంటే కొత్త చిచ్చు రాజేసినట్లేనని కూడా చెబుతున్నారు.అయితే ముద్రగడ పద్మనాభంను సోము వీర్రాజు కలవడంలో వేరే ఆంతర్యం ఉందని కూడా అంటున్నారు. ఏపీలో ఉన్న రెండు బలమైన పార్టీలకు ఆల్టరెన్షన్ గా బీజేపీ ఉందని, కాపుల మద్దతు ఆ పార్టీకి కావాలన్నది ఆయన ఆలోచన. ముద్రగడ ఎస్ అన్నా నో అన్నా కూడా ఆయనతో భేటీ వేయడం ద్వారా కాపుల మనసుల్లోకి బీజేపీ చొచ్చుకుపోయేందుకే సోము ఇలా పావులు కదిపారు అంటున్నారు. ఓ వైపు జనసేన అధినేతగా పవన్ కళ్యాణ్ ఉన్నారు. మరో వైపు సోము వీర్రాజు అదే సామాజికవర్గానికి చెందిన వారు ఉన్నారు. ఇపుడు ముద్రగడ పద్మనాభంతో భేటీ ద్వారా కాపులకు రాజకీయ వేదికగా బీజేపీ జానసేన కూటమి ఉందని ఎస్టాబ్లిష్ చేయడానికే వీర్రాజు ఈ టూర్ వేశారని అంటున్నారు.గోదావరి జిల్లాలలోని కాపులు గత ఎన్నికల్లో టీడీపీ వైసీపీ జనసేనల మధ్యన చీలిపోయారు. రేపటి ఎన్నికల్లో కూడా అదే జరుగుతుంది. అయితే బీజేపీ దూకుడు చేయడం వల్ల టీడీపీకి వేయాల్సిన ఓట్లే ఆ బీజేపీ జనసేన కూటమికి ఎక్కువగా మళ్ళుతాయని అంటున్నారు. మరో వైపు జగన్ ఎటూ కాపుల రిజర్వేషన్ డిమాండ్ కుదరదు అని ఎన్నికల ముందు చెప్పేశారు. ఇలా కాపుల ఓట్ల కోసం టీడీపీ బీజేపీ పోటీ పడితే బీసీలు పోలరైజ్ అవుతారని, అది వైసీపీకే లాభమని అంటున్నారు. మొత్తానికి కాపుల ఓట్ల కోసం జరిగే పోరులో అంతిమంగా నష్టపోయేది టీడీపీ అయితే గతం కంటే తమ పొజిషన్ ని బీజేపీ జనసేన కూటమి మెరుగు పరచుకుంటాయని అంటున్నారు. పైగా ముద్రగడ పద్మనాభం అంటే బాబుకు యాంటీ అన్న భావన ప్రతీ కాపులో ఉంది కాబట్టి ఆ నష్టం కష్టం సైకిల్ కే రిపేర్లు తెస్తాయని కూడా విశ్లేషిస్తున్నారు.

# తిరుపతి ఎన్నికలపై క్లారిటీ

**తిరుపతి, జనవరి 27, (ప్రజాపాలన) :** రెండు పార్టీలు ఒక్క సీటు.. పోటీ మామూలుగా లేదు. గెలుస్తారా లేదా అనే విషయం పక్కన పెడితే.. బీజేపీ జనసేన పార్టీలకు అభ్యర్థిని నిలబెట్టడం తలకు మించిన భారంగా మారింది. ఏ లీడర్ ని నిలబెట్టినా.. ఆ పార్టీకే సీటు దక్కింది.. ఈ పార్టీ సైలెంట్ అయ్యింది అనే పాయింట్ తెరపైకి వస్తుంది. అందుకే.. ఎవరి పంతం వాళ్లు నెగ్గించుకునే ప్రాసెస్ లో.. తమ అభ్యర్థినే నిలబెట్టాలని విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విషయంలో బీజేపీ ఏపీ లీడర్లకీ.. జనసేన పార్టీకి మధ్య వివాదాలు కూడా బానే కనిపిస్తున్నాయి. కానీ.. ఏ పార్టీ కూడా ఒక లీడర్ అంటూ.. ముందుకు రావడం లేదు. బట్.. రెండు పార్టీలూ తమ అభ్యర్థినే నిలబెడతాం అని ప్రచారం మాత్రం చేసుకుంటున్నారు. అందుకే.. ఏ పార్టీ అభ్యర్థిని నిలబెడితే.. ఆ పార్టీ పంతం నెగ్గినట్లు భావించాల్సి వస్తుంది. దీని కోసం జనసేన పార్టీ కమిటీలు కూడా వేసింది. కానీ.. అభ్యర్థిని మాత్రం ఫైనల్ చేయలేదు. ఎవరు చెప్పినా.. ప్రాబ్లమ్ గట్టిగానే ఉంటుంది కాబట్టి.. ఎవరూ తమ తమ అభ్యర్థి పేర్లను బయటికి తీసుకురావడం లేదు. ఓపక్క టీడీపీ, వైసీపీలు అభ్యర్థుల పేర్లను బయటికి తెలిసేలా చేసి.. కాస్తో కూస్తో ప్రచారంలో ఉన్నారు. కానీ.. బీజేపీ, జనసేన మాత్రం ఇంకా మొదటి అడుగుల దగ్గరే ఉండిపోయారు. అయితే.. ఈ రెండు పార్టీలకీ అనుగుణంగా ఒక మాజీ ఉద్యోగిని తెరపైకి తీసుకురావాలని ట్రై చేస్తున్నారట. ఎందుకంటే.. బీజేపీ ఇంటలెక్చువల్స్ కి ఇంపార్టెన్స్ ఇస్తుంది. ఇటు జనసేన కూడా అలాంటి పార్టీనే. సో.. ఫుల్ ఫ్లెడ్జ్ డ్ రాజకీయ నేతను కాకుండా.. ఇంటలెక్చువల్ గా పేరున్న వారిని నిలబెడితే.. అంతా కూల్ గా ఉంటుంది అని.. తమ తమ పార్టీల అజెండాలకు అనుగుణంగా ఉంటుంది అని ఆలోచిస్తున్నారట. అయితే. ఇన్నాళ్లూ రెండు మూడు పేర్లు వినిపించినా.. సడన్ గా ఓ పేరు తెరపైకి వచ్చింది. కర్ణాటక మాజీ సీఎస్ రత్నప్రభ పేరు ప్రచారంలోకి వచ్చింది. తనంటే సీఎస్.. సో.. తను నిలబడితే.. మేధావిని నిలబెట్టారు అనే పేరు వస్తుందే తప్ప.. ఏ పార్టీకి అంతగా క్రెడిట్ రాదు. సో.. ఇద్దరి మధ్యా ఆమెను నిలబెట్టాలని చూస్తున్నారట. అయితే.. తను కూడా బీజేపీలో జాయిన్ అయి ఉండడంతో ఇప్పుడు ఇష్యూ మొదటికి వచ్చింది. బీజేపీ లీడర్ గా పేరున్న రత్న



ప్రభను అభ్యర్థిగా ప్రకటిస్తే.. బీజేపీ పంతం నెగ్గించుకున్నట్లు అవుతుంది అనే విషయంలో ఆలోచిస్తున్నా కానీ.. కర్ణాటక మాజీ సీఎస్ రత్న ప్రభ అయితే.. తమకు కూడా అభ్యంతరం లేదు అన్నట్లు వ్యవహరిస్తోందంట జనసేన. సో.. తిరుపతి ఎంపీ సీటు ఉప ఎన్నికకి రత్నప్రభ పేరు ఫైనల్ అవ్వొచ్చు అనే టాక్ ఇప్పుడు ఫుల్ ట్రెండింగ్ లో ఉంది.

**నాయకుల హడావిడి మొదలైందే**

తిరుపతి లోక్‌సభకు త్వరలో ఉపఎన్నిక జరగనుంది. ఎన్నికలను పక్కన పెడితే తిరుపతి ఎప్పుడూ భక్తుల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. తిరుమల శ్రీవారిని దర్శించుకోవడానికి నిత్యం వీఐపీలు వస్తూనే ఉంటారు. వీరిలో రాజకీయ నాయకులు.. వివిధ రంగాల ప్రముఖులు కామన్. మామూలుగానే వీరికి దర్శనాలు.. వసతి ఏర్పాటు చేయాలంటే స్థానికంగా ఉంటే ఆయా పార్టీల నేతలకు చుక్కలు కనిపిస్తుంటాయి. అలాంటిది ఇప్పుడు ఉప ఎన్నిక కూడా తోడు కావడంతో ఆ బాధలు పీక్స్‌కు చేరా యట. ఉపఎన్నిక పేరు చెప్పి.. హైదరాబాద్, అమరావతి, ఢిల్లీల నుంచి ఆయా పార్టీల నాయకులు తిరుపతిలో వాలిపోతున్నారు. తిరుపతికే పరిమితమైతే ఫర్వాలేదు. అక్కడ వసతి చూపించి మిగతా పార్టీ కార్యక్రమాల్లో బిజీ కావొచ్చు. కానీ.. వచ్చినవాళ్లు ఊరికే ఉంటారా.. పనిలో పనిగా తిరుమల శ్రీవారి దర్శనం కల్పించాలని కోరుతున్నారట. అదీ బ్రేక్ దర్శనం అడుగుతున్నారట. దీంతో మరింత ఇరకాటంలో పడుతున్నారట స్థానిక నాయకులు. ఇలాంటి ఇబ్బందులు..తాకిడి లోకల్ బీజేపీ నాయకులకు ఎక్కువగా ఉందట. బీజేపీ జాతీయ పార్టీ. దాంతో ఢిల్లీ నుంచి..అమరావతి, హైదరాబాద్‌ల నుంచి అదే పనిగా నాయకులు డంప్ అవుతున్నారు. ఒక్కరుగా కాకుండా పదుల సంఖ్యలో వస్తున్నారు. వీరికి మంచి చెడ్డలు చూడటం ఒక ఎత్తు అయితే.. దర్శనం కల్పించడం పెద్ద యజ్ఞంగా మారిందట. ఇప్పుడిప్పుడే టీడీపీ కార్యక్రమాలు కూడా పెరుగుతున్నాయి. ఆ పార్టీ లోకల్ లీడర్స్ పైనా క్రమంగా ఒత్తిడి పెరుగుతోందట. ధర్మపరిరక్షణ పోరాట సమయంలోనే తెలుగు తమ్ముళ్లకు చుక్కలు కనిపించాయట. వసతితోపాటు.. దర్శనాలకోసం పరుగులు పెట్టారట టీడీపీ నేతలు.జనసేన నాయకుల పరిస్థితి ఇందుకు భిన్నంగా ఏమీ లేదట. వైసీపీ నుంచి ఇప్పుడిప్పుడే హడావిడి మొదలైంది. అధికార పార్టీ కాబట్టి వారికి వచ్చిన ఇబ్బంది పెద్దగా ఏమీ లేదట. కాకపోతే రాబోయే ఉప ఎన్నికను దృష్టిలో పెట్టుకుని ఆయా పార్టీలకు చెందిన నాయకులు తిరుపతిలోని గెస్ట్ హౌస్‌లను ముందుగానే బుక్ చేసి పెట్టుకున్నారట. బీజేపీ నాయకులైతే ఏకంగా అద్దెకు ఇళ్లే తీసేసుకున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే.. రాబోయే రోజుల్లో ఇంకెలా ఉంటుందో అని కలవర పడుతున్నారట నాయకులు.

# వైసీపీలో యాంటి వాయిస్

**ఒంగోలు జనవరి 27, (ప్రజాపాలన) :** వైసీపీ ఎమ్మెల్యేల్లో క్రమంగా అసంతృప్తి పెరుగుతుంది. ఒక వైపు తమకు మంత్రి పదవి దక్కదన్న కారణం కావచ్చు. రెండు తమ నియోజకవవర్గాలను మంత్రులు సయితం పట్టించుకోవడం లేదని కావచ్చు. రెండేళ్లుగా అభివృద్ధి లేకుండా కేవలం సంక్షేమానికే ప్రభుత్వం పెద్ద పీట వేస్తుండటం కొందరు సీనియర్ ఎమ్మెల్యేలకు మింగుడు పడటం లేదు. అభివృద్ధి చేయకుండా కేవలం సంక్షేమంతోనే గెలవాలనుకోవడం అత్యాశ అని కొందరు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. ఇలాంటి అసంతృప్తి ఎమ్మెల్యేల్లో ప్రకాశం జిల్లాకు చెందిన మానుగుంట మహీధర్ రెడ్డిమానుగుంట మహీధర్ రెడ్డి ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయన నాలుగుసార్లు ఎమ్మెల్యేగా ఇదే నియోజకవర్గం నుంచి గెలుపొందారు. కాంగ్రెస్ లో మంత్రిగాను మానుగుంట మహీధర్ రెడ్డి పనిచేశారు. రాష్ట్ర విభజన తర్వాత కూడా కాంగ్రెస్ లోనే కొనసాగారు. 2019 ఎన్నికలకు ముందు వైసీపీలో చేరారు. వైసీపీలో చేరిన మానుగుంట మహీధర్ రెడ్డికి టిక్కెట్ ఇవ్వడంతో ఎన్నికల్లో గెలిచారు.తొలినాళ్లలో కొంత




సంతృప్తికరంగానే ఉన్నా మానుగుంట మహీధర్ రెడ్డి ఇటీవల కాలంలో పార్టీ అధిష్టానంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఒకానొక సమయంలో ఆయన అధికారులపై అసంతృప్తితో ఏకంగా ఆందోళనకు దిగారు. అధికారులు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేయడం లేదని ఆయన ఫైర్ అవుతున్నారు. కొన్ని పనులకు నిధులు ఉన్నా తమ నియోజకవర్గంలో పనులు చేపట్ట దం లేదని, తనను ఎమ్మెల్యేగా ఖాత రు చేయడం లేదని మానుగుంట మహీధర్ రెడ్డి ఫైర్ అయ్యారు.ఇక రామాయపట్నం పోర్టు విషయం లోనూ ఆయన ఇటీవల అసంతృప్తి వ్యక్తం చేశారు. తన నియోజకవర్గం పరిధిలోని రామాయపట్నం పోర్టు నిర్మాణం జరుగుతుంటే దానికి అనుబంధ పరిశ్రమలను మంత్రి మేకపాటి గౌతంరెడ్డి నెల్లూరు జిల్లాకు తీసుకు వెళుతున్నారని ఆరోపించారు. దానికి జిల్లా మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డి సహకారం ఉందని చెబుతున్నారు. జిల్లాకు రావాల్సిన పరిశ్రమలు తరలి వెళుతున్నా ప్రకాశం జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు చోద్యం చూస్తున్నారని విమర్శించారు.

మొత్తం మీద మానుగుంట మహీధర్ రెడ్డి మంత్రి వర్గ విస్తరణ తర్వాత మరింత స్వరం పెంచే అవకాశముంది.


# సినిమాస్పాట్

## సమంత వర్సెస్ కాజల్!




సమంత, కాజల్ అగర్వాల్.. వీరిద్దరూ ఒకే సమయంలో టాలీవుడ్‌లో అగ్ర కథానాయికలుగా కొనసాగారు. వివాహం తర్వాత కూడా కెరీర్ కొనసాగిస్తూ బిజీగా ఉన్నారు. ఇక, డిజిటల్ మాధ్యమంలోకి కూడా ఇద్దరూ ఒకేసారి ఎంట్రీ ఇస్తున్నారు. వీరిద్దరూ నటించిన వెబ్ సిరీస్‌లు ఒకే రోజున ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాయి. అన్ని భాషల్లోనూ ఆదరణ సంపాదించిన వెబ్ సిరీస్ ఫ్యామిలీ మేన్ సీక్వెల్ ఫ్యామిలీ మేన్-2లో సమంత నటించిన సంగతి తెలిసిందే. తీవ్రవాది పాత్రలో సమంత కనిపించనుంది. ఈ వెబ్ సిరీస్ వచ్చే నెల 12వ తేదీన అమేజాన్ ప్రైమ్ వీడియోస్ ద్వారా విడుదల కాబోతోంది. ఇక, తమిళ ప్రముఖ దర్శకుడు వెంకట్ ప్రభు రూపొందించిన వెబ్ సిరీస్ లైవ్ టెలికాస్ట్. ఇందులో కాజల్ ప్రధాన పాత్రలో నటించింది. హారర్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ సిరీస్‌లో కాజల్ టెలివిజన్ డైరెక్టర్ పాత్రలో కనిపించనుంది. ఈ వెబ్ సిరీస్ వచ్చే నెల 12వ తేదీన డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్‌కు రానుంది. ఈ రెండు వెబ్ సిరీస్‌లూ తెలుగు, తమిళ, హిందీ భాషల్లో అందుబాటులోకి రానున్నాయి. మరి, డిజిటల్ తెరపై వీరిద్దరూ ఎలాంటి ఆదరణ సంపాదించుకుంటారో చూడాలి.

## పవర్ స్టార్ కెరీర్‌లో కాస్ట్లీ సినిమా అదే..!



పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇస్తూనే బ్యాక్ టు బ్యాక్ సినిమాలు లైన్ లో పెట్టాడు. ఇప్పటికే వేణు శ్రీరామ్ దర్శకత్వంలో 'పింక్' రీమేక్ 'వకీల్ సాబ్' సినిమాని పూర్తి చేశాడు. దిల్ రాజు - బోనీకపూర్ కలసి నిర్మించిన ఈ చిత్రాన్ని ఏప్రిల్ 9న విడుదల చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇక పవన్ ఇటీవలే 'అయ్యప్పనుమ్ కోశీయుమ్' తెలుగు రీమేక్ స్టార్ట్ చేసాడు. త్రివిక్రమ్ శ్రీనివాస్ స్క్రీన్ ప్లే-డైలాగ్స్ అందిస్తున్న ఈ చిత్రానికి సాగర్ కె చంద్ర దర్శకత్వం వహిస్తున్నారు. సితార ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ లో రూపొందే ఈ చిత్రాన్ని ఆగస్టు 15న ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చే ఛాన్స్ ఉంది. మొత్తం మీద పవన్ నటించిన రెండు సినిమాలు ఒకే ఏడాదిలో రిలీజ్ కానున్నాయి. ఇకపోతే జాగర్లమూడి క్రిష్ దర్శకత్వంలో పవన్ కళ్యాణ్ ఓ పీరియాడికల్ మూవీ చేయనున్నాడు. ఇప్పటికే ఓ షెడ్యూల్ పూర్తి చేసుకున్న ఈ చిత్రాన్ని స్టార్ ప్రొడ్యూసర్ ఏయమ్ రత్నం నిర్మిస్తున్నాడు. మొఘలాయుల కాలం నాటి ఫిక్షనల్ స్టోరీతో వస్తున్న ఈ చిత్రంలో పవన్ వజ్రాల దొంగగా కనిపిస్తాడని సమాచారం. ఈ చిత్రానికి 'విరూపాక్ష' అనే టైటిల్ పరిశీలనలో ఉంది. దీని కోసం సుమారు 160 కోట్ల రూపాయలు ఖర్చు చేయనున్నారట. ఎక్కువ భాగం సెట్స్ లో షూటింగ్ చేసుకునే ఈ చిత్రంలో గ్రాఫిక్స్‌కి కూడా ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. ఇప్పటికే అల్యూమినియం ఫ్యాక్టరీలో చార్మినార్ సెట్.. హైదరాబాద్ శివార్లలో ఓ దర్బార్ సెట్ వేస్తున్నారని సమాచారం. ఇది పవన్ కెరీర్ లోనే అత్యధిక బడ్జెట్ తో రూపొందే సినిమా అని తెలుస్తోంది. అందుకే ముందుగా 'ఏకే' రీమేక్ ని కంప్లీట్ చేయాలని పవన్ నిర్ణయించుకున్నాడు. ఏదేమైనా పవన్ తన కెరీర్ లోనే ఎప్పుడూ లేనంత స్పీడ్ గా సినిమాలు అనౌన్స్ చేయడంతో పాటు షూటింగ్ కూడా చేసేస్తున్నాడు.

## నెటిజన్లకు దొరికిపోయిన శిల్పాశెట్టి తాప్సీ.. ట్రోలింగే ట్రోలింగు!




సెలబ్రిటీలు కడు జాగ్రత్తతో వ్యవహరించాల్సి ఉంటుంది. ప్రతీ అడుగు ఆచితూచి వేయాల్సి ఉంటుంది. మీడియాతో సహా సగటు ప్రేక్షకుడి కళ్లన్నీ వారి మీదనే ఉంటాయి మరి! అందుకే.. లైటేనా పర్వాలేదు గానీ చేసే పని మాత్రం పర్ఫెక్ట్ గా ఉండాలి. మాట్లాడే ప్రతీమాటా.. చేసే చేతా ఒకటికి రెండు సార్లు చూసుకున్న తర్వాతే జనాల్లోకి వెళ్లేలా చూసుకోవాలి. లేదంటే జనాలకు దొరికిపోతారు.. అభాసుపాలైపోతారు. ఇప్పుడు బాలీవుడ్ బ్యూటీస్ శిల్పాశెట్టి తాప్సీ ఇలాగే బుక్కైపోయారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు చెప్పారీ నటీమణులు. గ్రీటింగ్స్ చెప్పడం వరకూ బాగానే ఉందిగానీ.. వారు చెప్పిన లెక్కల్లో బొక్కలున్నాయి. వాటిని పట్టుకున్న నెటిజన్లు.. తెగ వాయించేస్తున్నారు. నిజానికి నిన్న సెలబ్రేట్ చేసుకున్న రిపబ్లిక్ డే 72వది. అయితే.. తాప్సీ 71వ రిపబ్లిక్ డే శుభాకాంక్షలు అనిపోస్ట్ చేసింది. దీంతో.. నువ్వింకా 2020లోనే ఉన్నావా? అంటూ ఎద్దేవా చేస్తున్నారు నెటిజన్లు. ఇక శిల్పా శెట్టి విషయం చూస్తే.. ఆమె 72వ.. అంటూ నెంబర్ సరిగానే మెన్షన్ చేసినప్పటికీ.. గణతంత్రం కాకుండా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు చెప్పారు. ఇంకేముందీ..? గణతంత్రానికి స్వాతంత్రానికి కూడా తేడా తెలియదా? అంటూ సెటైర్లు వేస్తున్నారు. జరిగిన పొరపాటును గుర్తించిన నటీమణులు పోస్టును డెలీట్ చేసి.. ఫ్రెష్ గా శుభాకాంక్షలు చెబుతూ పోస్ట్ చేశారు. కానీ.. అప్పటికే పాత పోస్టులను స్క్రీన్ షాట్ తీసిన చాలా మంది.. వాటిని షేర్ చేస్తూ సెటైర్లు వేస్తున్నారు.

## ఆచార్యకు 'జిగేల్ రాణి' భారీ డిమాండ్స్.. ఏంటంటే?



మెగాస్టార్ చిరంజీవి 152వ సినిమాగా తెరకెక్కుతున్న ఆచార్య మూవీపై రోజురోజుకి ప్రేక్షకులలో అంచనాలు పెరిగిపోతున్నాయి. మరోవైపు సినిమా ఎప్పుడు పూర్తవుతుందో అని అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమాను మాట్నీ ఎంటర్టైన్మెంట్ కొణిదెల ప్రొడక్షన్స్ సంయుక్తంగా నిర్మిస్తుండగా.. స్టార్ డైరెక్టర్ కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాకు ఆచార్య అనే టైటిల్ ప్రకటించినప్పటి నుండి సినిమా గురించి ఏదొక వార్త రోజు వినిపిస్తూనే ఉంది. ఇప్పటికే చాలావరకు ఈ చిత్ర షూటింగ్ పూర్తయిందట. అయితే ఈ సినిమా కమర్షియల్ ఎలిమెంట్స్ తో సామాజిక అంశాలు టచ్ చేస్తుందని తెలిసిందే. ఇక ఈ సినిమాలో చిరుకి జోడీగా కాజల్ అగర్వాల్ నటిస్తోంది. అయితే ఈ సినిమాలో రాంచరణ్ కూడా కీలకపాత్ర పోషిస్తున్నాడు. మెగాస్టార్ రాంచరణ్ కలిసి గతంలో రెండు మూడు సినిమాలలో కనిపించారు. కానీ నిడివిగల పాత్రలు చేయలేదు. అయితే ఈ సినిమాలో రాంచరణ్ పాత్ర నిడివితో ఉంటుందని కొరటాల వెల్లడించాడు. అలాగే చరణ్ జోడిగా హీరోయిన్ ఉంటుందని తెలిపారు. ఇంతకాలం ఆ హీరోయిన్ని వెతికే పనిలో పడింది చిత్రబృందం. తాజాగా స్టార్ హీరోయిన్ పూజా హెగ్డేను ఓకే చేసింది బృందం. మొన్నటి వరకు చరణ్ జోడిగా సమంత కియారా రష్మికల పేర్లు వినిపించాయి కానీ ఆఖరికి పూజా కన్ఫర్మ్ అయింది. అయితే పూజా ప్రస్తుతం మోస్ట్ బిజీ హీరోయిన్ గా మారింది. ప్రభాస్ అఖిల్ సల్మాన్ రన్వీర్ సింగ్ సినిమాలతో ఖాళీ లేకుండా ఉంది. కానీ ఈ సినిమాకు ఒప్పుకుంది అంటే మాత్రం ఏదో మేటర్ ఉండే ఉంటుంది కదా! అమ్మడు ఆచార్య సినిమాలో తక్కువ నిడివి గల పాత్ర చేస్తోంది. కానీ పేమెంట్ మాత్రం ఫుల్ గా డిమాండ్ చేసిందట. అయితే మాములుగా సినిమా మొత్తానికి తీసుకునే పారితోషికం పూజా డిమాండ్ చేయడంతో చేసేదేం లేక మేకర్స్ కూడా అంగీకరించినట్లు సమాచారం. చూడాలి మరి రాంచరణ్ సరసన పూజా జిగేల్ రాణిగా చిందులేసింది. మరి ఈసారి ఈ జంట ఎలా అలరిస్తుందో!

## సమ్మర్ రాక ముందే మంటలు పెడుతోంది



బీచ్ బికినీ ట్రీట్ స్పెషలిస్ట్ ఎల్లీ అవ్‌రామ్ అన్ లిమిటెడ్ సెల్రబ్రేషన్ గురించి ఎంత చెప్పినా తక్కువే. ఇంతకుముందు కొత్త సంవత్సరం సెలబ్రేషన్స్‌కి చాలా ముందే మాల్దీవుల్లో బికినీ ట్రీట్ స్టార్ట్ చేసింది. అప్పటి నుంచి ఈ అమ్మడి వరుస ఫోటోషూట్లు అస్సలు ఆగడం లేదు. యూత్ కి మెంటలెక్కే ట్రీటిస్తోంది అమ్మడు. నిరంతరం వేడెక్కించే బికినీలతో రకరకాలుగా ప్రయోగాలు చేస్తోంది. తాజాగా ప్రఖ్యాత ట్రావెల్ లెయిజర్ ఇండి యా - సౌతాసియా కవర్ పేజీ కోసం ఎల్లీ ఇచ్చిన ఫోజులు ఇంట ర్నెట్‌ని షేకాడిస్తున్నాయి. కవర్ షూట్ నుంచి వరుస ఫోటోలను ఎల్లీ షేర్ చేసింది. తాజాగా షేర్ చేసిన ఫోటో సమ్మర్ రాక ముందే మంటలు పెట్టేస్తోంది. టూ పీస్.. బికినీ .. అంత కుమించి ఈ లుక్ వేడెక్కిస్తోంది. ముఖ్యంగా వేడెక్కించే థై సొగసుల ఎలివేషన్ హైలైట్. డిజటల్ కవర్ పేజీపై విరహాగ్నిలో రగిలిపోతున్న పెలోడ్ పదార్థాన్నే తలపిస్తోంది. కొన్ని జిలెటిన్ స్టిక్కుల్ని మంటల్లో వేసినట్టు యూత్ ఈ ఫోటోలకు కాగిపోవడం గ్యారెంటీ. బయార్ జైన్ ఈ ఫోటోషూట్ సూత్రధారి. ఇవ మేకప్ అండ్ హెయిర్ డిజైన్ ని రూపొందించిన సంస్థ. మాల్దీవుల్లోని కందిమ లొకేషన్ నుంచి వీటిని షేర్ చేసింది ఎల్లీ. ట్రావెల్ లెయిజర్ మ్యాగజైన్ కి ఇంటర్వ్యూ కూడా ఇచ్చింది ఈ బ్యూటీ. తాజాగా షేర్ చేసినవి డిజిటల్ కవర్ పేజీలు అని వెల్లడించింది. ఎల్లీ నటించిన పారిస్ పారిస్ రిలీజ్ కి రావాల్సి ఉంది. ఇందులో కాజల్ కి సహచరిగా ఈ అమ్మడు కనిపించనుంది. ఇంతకుముందు ఈ భామను పబ్లిక్ ని కాపాడేందుకు బాడీ గార్డ్ లను ఏర్పాటు చేశాడంటే ఇస్పీడ్ ఎంతో అర్థం చేసుకోవాలి.

### క్రాక్ హిట్‌తో ట్రాక్ లోకి వచ్చిన మాస్ మహారాజా..!


మాస్ మహారాజా రవితేజ 'క్రాక్' సినిమాతో మళ్ళీ ట్రాక్ లోకి వచ్చాడు. సంక్రాంతి సీజన్ లో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్ళు రాబట్టింది. వరుస ఫ్లాప్స్‌లో ఉన్న రవితేజకి నూతనోత్సాహం ఇచ్చింది. దీంతో ఇప్పుడు ఆయన నటిస్తున్న తదుపరి సినిమాలకు రెమ్యూనరేషన్ కూడా మళ్ళీ ఒకప్పటిలాగే తీసుకుంటున్నాడని సినీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. ప్రస్తుతం 'ఖిలాడి' సినిమాలో నటిస్తున్న సంగతి తెలిసిందే. 'రాక్షసుడు' ఫేమ్ రమేష్ వర్మ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. పెన్ స్టూడియోస్ అధినేత జయంతి లాల్ గడ సమర్పణలో హవీష్ ప్రొడక్షన్స్ బ్యానర్ పై సత్యనారాయణ కోనేరు ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు 'రాజా ది గ్రేట్' సినిమా తర్వాత వరుస పరాజయాలు పలకరించడంతో రవితేజ 'ఖిలాడి' చిత్రం కోసం పారితోషికం తగ్గించుకున్నాడట. కాకపోతే 'క్రాక్' హిట్ అయితే 14 కోట్లు.. ఫ్లాప్ అయితే 10 కోట్లు అనే విధంగా అగ్రిమెంట్ చేసుకున్నాడట. ఇప్పుడు 'క్రాక్' సినిమా బ్లాక్ బస్టర్ అవడంతో 'ఖిలాడి' మేకర్స్ సినిమా బడ్జెట్ ని పెంచేసారని టాక్ నడుస్తోంది. ఏదేమైనా 'క్రాక్' సినిమా మాస్ మహారాజ్ ఫేమ్ ని రెండింతలు పెంచిందని చెప్పవచ్చు.

## తండ్రికి హీరో విజయ్ కోర్టు నోటీసు.. నా ఫొటో వాడొద్దంటూ..



తమిళ్ స్టార్ హీరో ఇళయదళపతి విజయ్ తన తండ్రి ఎస్.ఏ.చంద్రశేఖర్కు లీగల్ నోటీసులు జారీచేశారట. ఈ మేరకు కోలీవుడ్ లో జోరుగా ప్రచారం సాగుతోంది. తన న్యాయవాది కుమరేశన్ ద్వారా విజయ్ ఈ నోటీసులను పంపించినట్టు సమాచారం. ఈ నోటీసులు పంపించాల్సిన అవసరం ఎందుకొచ్చిందో కూడా అందులో వివరించారు. "గత జూన్ నెల 8వ తేదీన 'అఖిల భారత దళపతి విజయ్ మక్కల్ ఇయ్యక్కం' అనే పేరుతో మీరు (ఎస్.ఏ.చంద్రశేఖర్) ఓ రాజకీయ పార్టీని రిజిస్టర్ చేయించారు. ఈ చర్యను ఖండిస్తూ.. విజయ్ అపుడే ఓ ప్రకటన కూడా విడుదల చేశారు. మీరు చేపట్టిన పనులకు విజయ్ తన మద్దతు ప్రకటించలేదు. కాబట్టి మీరు స్థాపించిన పార్టీలో విజయ్ పేరుగానీ ఫొటో వాడకూడదు. దీన్ని ఉల్లంఘించినట్టయితే న్యాయపరంగా చర్యలు తీసుకుంటాం" అని విజయ్ తరపు న్యాయవాది పంపించిన నోటీసులో పేర్కొన్నారు. ఈ వార్త ఇప్పుడు తమిళ నట హాట్ టాపిక్ గా మారింది. విజయ్ తన తండ్రికే నోటీసులు పంపడంపై అందరూ ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. విజయ్ పాలిటిక్స్ లో రావాలని చూస్తున్నారని కొంత కాలంగా ప్రచారం సాగుతున్న విషయం తెలిసిందే. పైన చెప్పిన విజయ్ మక్కల్ ఇయ్యక్కం అనేది ఇళయదళపతి అభిమాన సంఘం పేరు. ఈ పేరుతో తన తండ్రి రాజకీయ పార్టీ రిజిస్టర్ చేయించడం.. దాన్ని విజయ్ లీగల్ గా సవాల్ చేయడం ఆసక్తిగా మారింది. చట్టపరంగా తండ్రిని ఎదుర్కొంటున్నాడంటే.. క్షేత్రస్థాయిలో తండ్రీ కొడుకులకు ఏ స్థాయిలో చెడిందో అర్థమవుతోందని అంటున్నారు పలువురు. మరి ఈ పరిణామంతో తండ్రి చంద్రశేఖర్ ఎలాంటి స్టెప్ తీసుకుంటారు? తన రాజకీయ ఎంట్రీపై విజయ్ ఏమైనా స్టాండ్ ప్రకటిస్తాడా? అన్నది కోలీవుడ్ లో ఆసక్తికరంగా మారింది.

## 'ఆర్.ఆర్.ఆర్' రిలీజ్ డేట్ పై 'వకీల్ సాబ్' ప్రొడ్యూసర్ అప్సెట్..!




టాలీవుడ్ స్టార్ హీరోలు ఎన్టీఆర్ - రామ్ చరణ్ లతో దర్శకధీరుడు రాజమౌళి తెరకెక్కిస్తోన్న భారీ మల్టీస్టారర్ "ఆర్.ఆర్.ఆర్" రిలీజ్ డేట్ ని ప్రకటించిన సంగతి తెలిసిందే. దసరా కానుకగా అక్టోబర్ 13న ప్రపంచ వ్యాప్తంగా అన్ని ప్రధాన భాషల్లో రాబోతున్నట్లు జక్కన్న అధికారికంగా వెల్లడించారు. అయితే ఇప్పుడు రాజమౌళి అండ్ టీమ్ తీసుకున్న ఈ నిర్ణయంపై ప్రముఖ బాలీవుడ్ నిర్మాత బోనీ కపూర్ అప్సెట్ అయినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళ్తే 'వకీల్ సాబ్' సినిమాతో టాలీవుడ్ లో అడుగుపెడుతున్న బోనీ కపూర్.. హిందీలో 'మైదాన్' అనే సినిమా రూపొందిస్తున్నారు. లెజండరీ ఫుట్ బాల్ ఆటగాడు సయ్యద్ అబ్దుల్ రహిత్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో అజయ్ దేవగన్ - ప్రియమణి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ సినిమాను అక్టోబర్ 15న రిలీజ్ అవ్వబోతున్నట్లు ఎప్పుడో ప్రకటించారు. అయితే ఇప్పుడు అదే సమయానికి 'ఆర్.ఆర్.ఆర్' వస్తే ఆ ఎఫెక్ట్ 'మైదాన్'పై పడే అవకాశం ఉండటంతో బోనీ కపూర్ అయోసెట్6అయ్యాడని తెలుస్తోంది.

ఈ విషయంపై ఓ న్యూస్ ఛానెల్ తో మాట్లాడుతూ.. "తప్పకుండా నేను నిరాశ చెందుతున్నాను. ఇది సరైనది కాదు. మైదాన్ విడుదల తేదీని నేను ఆరు నెలల క్రితమే ప్రకటించాను. సినీ పరిశ్రమను కాపాడటానికి మనమందరం కలిసి రావాల్సిన సమయంలో అతను(రాజమౌళి) ఇలా చేశాడు" అని అన్నట్లు తెలుస్తోంది. 'బాహుబలి'తో మంచి గుర్తింపు తెచ్చుకున్న రాజమౌళికి హాలిడే లో సినిమా రిలీజ్ చేయాల్సిన అవసరం ఉందా? అని ప్రశ్నించాడు. అజయ్ దేవగన్ ఈ విషయంపై రాజమౌళిని సంప్రదించగా అది నా చేతుల్లో లేదని.. రిలీజ్ డేట్ ప్రొడ్యూసర్ అండ్ డిస్ట్రిబ్యూటర్ నిర్ణయమని సమాధానం చెప్పాడని బోనీ కపూర్ చెప్పాడట. అంతేకాకుండా 'ఆర్.ఆర్.ఆర్' అనౌన్స్ మెంట్ విషయం ముందు రోజు వరకూ అజయ్ కి కూడా తెలియదని.. అందుకే అతను సోషల్ మీడియాలో షేర్ చేయలేదని బోనీ కపూర్ చెప్పినట్టు వార్తలు వస్తున్నాయి.

Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed at Unyted Publications from H.no.# 5+-61-3,Rajendra Nagar,Seethampeta,Visakhapatnam-16,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16, Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com